


షణ్ముఖ

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152

సంపుటి : 2 సంచిక : 48 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ మంగళవారం 25 ఫిబ్రవరి 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 02 ISSUE : 47 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Tuseday 25 Februry 2025 PAGES : 8 PRICE : 5/-




## తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల




హైదరాబాద్

తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం సోమవారం విడుదల చేసింది. ఏపీ, తెలంగాణలో ఐదుగురు చొప్పున మొత్తం 10 మంది పదవీకాలం ముగియనుంది. తెలంగాణలో ఎమ్మెల్సీలు మహమూద్ అలీ, సత్యవతి రాథోడ్, శేరి సుభాష్‌రెడ్డి, ఎగ్గె మల్లేశం, మీర్జా రియాజుల్ హాసన్‌ల పదవీకాలం ముగియనుంది. ఏపీలో పదవీకాలం ముగిసే వారిలో యనమల రామకృష్ణుడు, జంగా కృష్ణమూర్తి, పి.అశోక్‌బాబు, తిరుమలనాయుడు, దువ్వారపు రామారావులు ఉన్నారు. ఈ నేపథ్యంలో ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఎన్నికల సంఘం మార్చి 3న ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయనుంది. మార్చి 10 నామినేషన్ల ప్రక్రియ,మార్చి 11 నామినేషన్ల పరిశీలన,మార్చి 13 నామినేషన్ల ఉపసంహరణ ఉండనుంది. మార్చి 20న పోలింగ్ అదే రోజు సాయంత్రం 5 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ఉంటుందని ఎన్నికల సంఘం నోటిఫికేషన్‌లో పేర్కొంది.



## మార్చి 30 కల్లా బీజేపీకి కొత్త అధ్యక్షుడు

- పార్టీ రాజ్యాంగం ప్రకారం సగానికి సగం రాష్ట్ర విభాగాలకు ఎన్నికలు జరక్క ముందే జాతీయ అధ్యక్షుడి ఎన్నికల చేపట్టరాదు
- ప్రస్తుతం 28 రాష్ట్రాలు, 8 కేంద్ర పాలిత ప్రాంతాలకు గాను 12 చోట్ల ఎన్నికలు పూర్తయ్యాయి
- రాబోయే కొద్దివారాల్లో ఆరు రాష్ట్రాల్లో బీజేపీ ఎన్నికలు నిర్వహించే వీలుంది.
- జేపీ నడ్డా తొలుత 2019 జూన్ 17న పార్టీ వర్కింగ్ నేషనల్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు చేపట్టి 2020 జనవరి 20 వరకూ కొనసాగారు
- 2020 జనవరి 20న పార్టీ 11వ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికై అప్పటి నుంచి పదవిలో కొనసాగుతున్నారు.

## బ్రాండ్ ఆంధ్ర

# పూర్వ వైభవం

- గత ప్రభుత్వంలో అన్నిరంగాల్లోనూ దుర్వినియోగం
- గత ప్రభుత్వంలో దుర్మార్గపు పాలన..
- ఈ ప్రభుత్వంలో సుపరిపాలన
- గత ఐదేళ్లలో ఆర్థిక పతనం అంచునా రాష్ట్రం
- 8 నెలల్లో గణనీయమైన పురోగతి సాధించిన ప్రభుత్వం
- అసెంబ్లీలో ఉభయ సభలను ఉద్దేశించిన ప్రసంగంలో గవర్నర్ అబ్దుల్ నజీర్



అమరావతి

గత ప్రభుత్వలో దుర్మార్గపు పాలన ఉంటే ప్రస్తుత ప్రభుత్వం బాధ్యతాయుతమైన, సుపరిపాలన ద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకురావడంలో గత ఎనిమిది నెలల్లో మా ప్రభుత్వం గణనీయమైన పురోగతి సాధించిందని గవర్నర్ అబ్దుల్ నజీర్ పేర్కొన్నారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా గవర్నర్ అబ్దుల్ నజీర్ సోమవారం ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించారు. ఆయన మాటల్లోనే.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, ప్రధాని నరేంద్ర మోదీల నాయకత్వం పట్ల విశ్వాసాన్ని, నమ్మకాన్ని ఉంచుతూ ఎన్డీయే ప్రభుత్వ సంకీర్ణం యొక్క సంపూర్ణ మద్దతును ప్రతిబింబిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రజలు శాసనసభ ఎన్నికలలో నా ప్రభుత్వానికి అపూర్వమైన తీర్పును ఇచ్చారు. గత ప్రభుత్వంలో అన్నిరంగాల్లో జరిగిన దుర్వినియోగం వల్ల మనం ఎదుర్కొంటున్న - మిగతా3లో



## ప్రతిపక్షమంటే ప్రజల పక్షం

ప్రతిపక్ష హోదా ఇవ్వాలని గవర్నన్ ప్రసంగంలో డిమాండ్ చేశాం

ప్రజల గొంతుక వినపడాలంటే.. ప్రతిపక్ష హోదా ఇవ్వా ల్సిందే!

ప్రజా సమస్యలు వినిపించేందుకు ప్రధాన ప్రతిపక్ష హోదా ఇవ్వాలి

రెడ్‌బుక్ రాజ్యాంగం నుంచి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని నినాదాలు

శాసన మండలిలో ప్రతిపక్ష నేత బొత్స, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి డిమాండ్

అమరావతి

ప్రజల గొంతుక వినిపించాలంటే అసెంబ్లీలో వైయస్ఆర్‌సీపీకి ప్రతిపక్ష హోదా ఇవ్వాల్సిందే అంటూ శాసన మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఏపీలో ప్రజాస్వామ్యం పరిరక్షించబడాలంటే ప్రధాన ప్రతిపక్షం ఉండాల్సిందేనని పట్టుబట్టారు. ఇవాళ ఉదయం ఏపీ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం అయ్యాయి. గవర్నర్ ప్రసంగం మొదలైన కాసేపటికే - మిగతా3లో

## టీడీపీ హామీలు మోసాలుగానే మిగిలాయి

- సభలో సమయం ఇవ్వాల్సి వస్తుందనే ప్రతిపక్ష హోదా ఇవ్వడం లేదు
- ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారు
- వైఎస్సార్‌సీపీ నేతలు ప్రజల కోసం పని చేస్తే ఉజ్వల భవిష్యత్తు
- ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల సమావేశంలో జగన్




అమరావతి

ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం కొనసాగిస్తామని మాజీ సీఎం, వైయస్ఆర్‌సీపీ అధ్యక్షులు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. క్షేత్ర స్థాయిలో ప్రభుత్వం మీద వ్యతిరేకత తీవ్రంగా ఉందని, టీడీపీ ఇస్తామన్న పథకాలన్నీ మోసాలుగా మిగిలిపోయాయని క్యాంప్ ఆఫీస్‌లో పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశమైన ఆయన వెల్లడించారు. వైయస్ జగన్ ఇంకా ఏమన్నారంటే.. మనం యుద్ధ రంగంలో ఉన్నాం. విజయం దిశగా అడుగులు వేయాలి. ప్రజా సమస్యల విషయంలో రాజీలేని పోరాటం చేయాలి. నిజాయితీగా, చిత్తశుద్ధితో ప్రజల తరపున - మిగతా3లో




## భారత్ మాటలలో కాదు... చేతల్లోను చూపిస్తోంది

- క్షమించండి.. అందుకే లేటుగా వచ్చా
- భారత ఆర్థిక వ్యవస్థపై ప్రపంచం ఆశాభావంతో ఉంది
- “జనాభాపరంగా మధ్యప్రదేశ్ ఐదో అతిపెద్ద రాష్ట్రం
- వ్యవసాయం, ఖనిజాల పరంగా ముందువరుసలో ఉంది
- రెండు దశాబ్దాలుగా ఈ రాష్ట్రంలో ఎన్నో మార్పులు సంభవించాయి.
- గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో ప్రధాని మోదీ



## ఏఐ కంటే మానవ మేధ గొప్పది

- ఎన్ని ఏఐలు వచ్చినా... ఐదుగురు మనుషులతో సమానం కాదు
- అన్ని రంగాల్లోనూ ఏఐ హవా
- ప్రభుత్వాలు సైతం ఏఐ బాట ద పడుతున్న వైనం
- ఏఐతో యాంత్రీకరణ తప్ప, సృజనాత్మకత ఉండదన్న నందన్ నీలేకని
- ఏఐ సృష్టించలేదు... అనుకరిస్తుందంటూ ఒక్క మాటలో తేల్చేసిన వైనం

## జనసేన ఉండగా ప్రతిపక్షం ఎలా ఇస్తారు?

- “వైకాపా సభ్యులు ప్రతిపక్ష హోదా కోరుతున్నారు.. సభలో రెండో అతిపెద్ద పార్టీ జనసేన
- మాకంటే ఒక్క సీటు ఎక్కువ వచ్చినా వాళ్లకి ఆ హోదా దక్కేది
- ప్రతిపక్ష హోదా ఇవ్వకపోతే సభను అడ్డుకుంటామని చెప్పడం సరికాదు




అమరావతి

ప్రతిపక్ష హోదా అడిగితే ఇచ్చేది కాదని.. ప్రజలు ఇస్తేనే వస్తుందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. అత్యధిక మెజార్టీలో రెండో స్థానంలో ఉన్న పార్టీకి ప్రతిపక్ష హోదా ఇస్తారన్నారు. ఈ విషయంలో వైకాపా సభ్యులు హుందాగా ప్రవర్తించాలని హితవు పలికారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా మీడియా పాయింట్ వద్ద పవన్ మాట్లాడారు. వైఎస్సార్‌సీపీ ప్రతిపక్ష హోదా అంశంపై జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ విచిత్రమైన వ్యాఖ్యలు చేశారు. కూటమి ప్రభుత్వం తర్వాత సభలో ఉంది తామేనని, కాబట్టి ప్రజాగళం వినిపించేందుకు ప్రతిపక్ష హోదా ఇవ్వాలంటూ వైఎస్సార్‌సీపీ డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే.. ఆ లోటును తాము భర్తీ చేస్తామన్న రీతిలో పవన్ మాట్లాడారు. గవర్నర్ ప్రసంగం ముగిశాక.. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద జనసేన ఎమ్మెల్యేలతో పవన్ మాట్లాడారు. అసెంబ్లీలో అధికార టీడీపీ తర్వాత రెండో అతిపెద్ద పార్టీ జనసేన పార్టీ అలాంటిది జనసేన ఉండగా వైఎస్సార్‌సీపీకి ప్రతిపక్ష - మిగతా3లో

# బ్రాండ్ ఆంధ్ర పూర్వ వైభవం





-మొదటిపేజీ తరువాయి

విపత్కర పరిస్థితి గురించి నేను ఈ సభలో గతంలో చేసిన ప్రసంగాన్ని సభ దష్టికి తీసుకొస్తున్నాను. గత ఐదేళ్లలో (2019%-%24) జరిగిన దుర్మార్గపు పాలన రాష్ట్రాన్ని ఆర్థిక పతనం అంచుకు చేర్చింది. గత ప్రభుత్వం వల్ల రాష్ట్రానికి జరిగిన నష్టాన్ని ఏడు శ్వేతపత్రాల ద్వారా ప్రజలకు తెలియజేశాను. ఈ శ్వేతపత్రాలు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దుర్వినియోగాన్ని బయటపెట్టాయి. రాష్ట్ర వనరుల మళ్లింపు, సహజవనరుల దోపిడీ, ఎక్సైజ్, ఇసుక తవ్వకాల్లో లోపభూయిష్ట విధానాలతో రాష్ట్ర ఆదాయానికి గండిపడటం, ప్రభుత్వ పన్నులను దారి మళ్లించడం ద్వారా 25 సంవత్సరాల భవిష్యత్తు ఆదాయాన్ని కోల్పోవడం, అధిక రుణ స్థాయి మరియు అధిక వడ్డీ రేట్లకు రుణాలు తీసుకోవడం, భారత ప్రభుత్వ మార్గదర్శకాలను ఉల్లంఘించి రుణాలు తీసుకోవడం, కేంద్ర ప్రాయోజిత పథకం నిధుల మళ్లింపు, అన్ని ప్రాజెక్టులను స్తంభింపజేయడం ద్వారా నీటిపారుదల రంగం పతనం, ఇంధన రంగం విధ్వంసం, రూ.1.35 లక్షల కోట్ల మేర అప్పులు ఉన్నాయి. అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుండే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వారి దార్శనిక నాయకత్వంలో నా ప్రభుత్వం ఆరు హామీలను అమలు చేసేందుకు, ప్రజల సంక్షేమం కోసం, రాష్ట్ర పునరుజ్జీవనం కోసం నిరంతరం కషి చేస్తూ బ్రాండ్ ఆంధ్ర పూర్వ వైభవాన్ని పునరుద్ధరించడం ప్రారంభించాము. మొదటి కొద్ది రోజుల్లోనే, మేము మా వాగ్దానాలను నెరవేర్చడానికి మరియు ప్రజల జీవితాలలో స్పష్టమైన మెరుగుదలలను తీసుకురావడానికి నిర్ణయాత్మక చర్యలు తీసుకున్నాము. అవేవంటే, ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేయడం, సామాజిక భద్రతా పింఛన్లను రూ.4,000 లకు పెంచడం, విద్యా రంగాన్ని బలోపేతం చేయడం కోసం 16,347 మంది ఉపాధ్యాయుల నియామకానికి మెగా డిఎస్సిని ప్రకటించడం, ఉపాధి అవకాశాలను అంచనా వేయడానికి మరియు పెంచడానికి నైపుణ్య గణనను నిర్వహించడం, 204 అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, గ్రామీణ మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, గుంతలు లేని రోడ్ల కోసం మిషన్, ఉచిత ఇసుక పాలసీ విధానం అమలు. గత ప్రభుత్వం నిలిపివేసిన 93 కేంద్ర ప్రాయోజిత పథకాల్లో 74 పథకాలను పునరుద్ధరించి రూ.9,371 కోట్ల అప్పులు తీర్చాం. ఇది ప్రస్తుత మరియు భవిష్యత్తు సంవత్సరాలకు భారత ప్రభుత్వం నుండి మరిన్ని విడుదలలకు ప్రేరేపించింది. ఆర్థిక కార్యకలాపాలను పునరుద్ధరించడానికి, బ్రాండ్ ఆంధ్రప్రదేశ్‌పై విశ్వాసాన్ని పునరుద్ధరించడానికి నీటిపారుదల, రోడ్లు, ఇతర పనులకు సంబంధించి రూ.10,125 కోట్ల బిల్లులను క్లియర్ చేశాం. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న రూ.2,488 కోట్ల ఆర్థిక సంఘం గ్రాంట్లను విడుదల చేయడం ద్వారా స్థానిక పాలనను బలోపేతం చేశాం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని తిరిగి నిర్మిస్తామని ఇటీవల శాసనసభ ఎన్నికలలో ఎన్.డి.ఏ. హామీ ఇచ్చినట్లుగా పోలవరం నీటిపారుదల ప్రాజెక్టు, అమరావతి రాజధాని ప్రాజెక్టును మళ్లీ పట్టాలెక్కించాం. విశాఖ ఉక్కు కర్మాగారం పునరుద్ధరణ, కొత్త రైల్వే జోన్ ఏర్పాటు హామీలను నెరవేర్చాలనే మా నిబద్ధతకు ఇది నిదర్శనం. సుస్థిర వద్ధి, శ్రేయస్సుకు దోహదపడే 22 కొత్త విధానాలను ప్రారంభించడం ద్వారా బలమైన పునాది వేశాం. నా ప్రభుత్వం పది సూత్రాలు %-% స్వర్ణాంధ్ర 2047 సుభిక్ష భవిష్యత్తు కోసం మన దార్శనికతను నిర్వచించే పది మార్గదర్శక సూత్రాలను రూపొందించింది. ఇందులో పూర్తిగా పేదరికం నిర్మూలన, మానవ వనరుల అభివద్ధి %-% జనాభా నియంత్రణ, నైపుణ్యం పెంపుదల మరియు ఉపాధికల్పన, నీటి భద్రత, రైతు%-%అగ్రిటెక్, గ్లోబల్ బెస్ట్ లాజిస్టిక్స్, వ్యయ నియంత్రణ, విద్యుత్ %-% ఇంధనం, ఉత్పత్తి పరిపూర్ణత, స్వచ్ఛాంధ్ర, విస్తత సాంకేతికత ఏకీకరణ స్వర్ణాంధ్ర ః2047, వికసిత్ భారత్ దార్శనికతతో నా ప్రభుత్వం 'పీపుల్ ఫస్ట్' విధానంతో స్వర్ణాంధ్ర సాధించడానికి సమగ్ర రోడ్ మ్యాప్‌ను అమలు చేస్తోంది. మేము ఆలయ అర్చకుల గౌరవ వేతనాన్ని రూ.15,000 లకు, నాయీబ్రాహ్మణుల గౌరవ వేతనాన్ని రూ.25,000 లకు పెంచడం జరిగింది. నిరుద్యోగ వేద విద్యార్థులకు నెలకు రూ.3,000 ల భత్యాన్ని ఇవ్వడమవుతున్నది. వరుసగా రూ.10,000, రూ.5,000 చెల్లిస్తున్న ఇమామ్‌లు, మౌజాన్లకు పెండింగులో ఉన్న గౌరవ వేతనాలను ఇటీవల విడుదల చేయడం జరిగింది. వ్యవసాయం, ఆహారపు అలవాట్లు మరియు ఆరోగ్యం మధ్య అనుసంధానంపై దష్టి పెట్టడం ద్వారా మన జనాభా యొక్క మారుతున్న ధోరణులను కూడా మేము పరిష్కరిస్తున్నాం. ప్రోటీన్ అధికంగా ఉండే గుడ్లు మరియు సేంద్రీయ ఉత్పత్తులు వంటి ఆరోగ్యకరమైన ఆహార ఎంపికలను ప్రజలు ఎక్కువగా ఎంచుకుంటున్నారు మరియు ఆంధ్రప్రదేశ్ ఈ మార్పులో అగ్రగామిగా ఉంది. సాంకేతికత, నివారక సంరక్షణ మరియు సంపూర్ణ ఆరోగ్య విధానాలను సమ్మిళితం చేయడం ద్వారా, మేము ఆరోగ్యకరమైన, మరింత సమర్థవంతమైన సమాజాన్ని నిర్మిస్తున్నాం, భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కోవటానికి సిద్ధంగా ఉన్నాం.

కరవు రహిత రాష్ట్ర లక్ష్యాన్ని సాధించే దిశగా, మా ప్రభుత్వం పోలవరం నుండి బనకచెర్ల నదీ అనుసంధాన ప్రాజెక్టుకు రూపకల్పన చేసింది. ఇది లింక్ కాలువ ద్వారా గోదావరి నది నుండి బనకచెర్ల హెడ్ రెగ్యులేటర్‌కు నీటిని బదిలీ చేస్తుంది. ఈ పరివర్తనాత్మక ప్రాజెక్టు కేవలం సాగు నీటిపారుదలకు సంబంధించినది మాత్రమే కాదు, ఇది జీవితాలను మార్చడం, కరువును అభివద్ధిగా, కొరతను సమద్ధిగా మరియు నిరాశను నమ్మకంగా మారుస్తున్నది. ఒకప్పుడు సుదూర స్వప్నంగా ఉన్న నీరు ఇప్పుడు సాకారమై, రాయలసీమను నీటి సురక్షిత ప్రాంతంగా మార్చనుంది. రాబోయే ఐదు సంవత్సరాలలో ప్రకతి సేద్య అనుసరణను 10.68 లక్షల మంది రైతుల నుంచి 50 లక్షల మంది రైతులకు పెంచడానికి, విస్తీర్ణాన్ని 4.95 లక్షల హెక్టార్ల నుంచి 20 లక్షల హెక్టార్లకు పెంచి, ప్రకతి సేద్యంలో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రగామిగా చేయాలనే లక్ష్యంతో ప్రకతి సేద్య పద్ధతులను అవలంభించేలా మేము రైతులను ప్రోత్సహిస్తున్నాం అని గవర్నర్ వెల్లడించారు.

# టీడీపీ హామీలు మోసాలుగానే మిగిలాయి

-మొదటిపేజీ తరువాయి

పోరాటం చేయాలి. ప్రజలకు తోడుగా ఉంటూ, వారితో మమేకమ్మైతే గెలుపు సాధించినట్లే. అందుకనే ప్రజా సమస్యలపై పోరాటంలో వెనుకడుగు వేయవద్దు. మనం వేసే ప్రతి అడుగు పార్టీ ప్రతిష్టను పెంచేదిలా ఉండాలి. ఎక్కడా రాజీ పడకూడదు. ఈ ప్రభుత్వాన్ని చూసి భయపడాల్సిన అవసరం లేదు. ప్రతి ఒక్కరికీ నేను భరోసా ఇస్తున్నాను. మీ భవిష్యత్తుకు నాది భరోసా. నేను మరో 30 ఏళ్లు రాజకీయాలు చేస్తాను. ప్రతిపక్షంలో మన సమర్థతను నిరూపించుకోవడానికి ఇదొక అవకాశం. పార్టీ కోసం, ప్రజల కోసం గట్టిగా పని చేస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుంది. కళ్లు మూసుకుని, తెరిచేలోగా ఏడాది గడిచిపోతుంది. జమిలి ఎన్నికలు అంటున్నారు. అదే జరిగితే ఎన్నికలు మరింత ముందుగా వస్తాయి. అందుకే ప్రజా సమస్యల విషయంలో ఎక్కడా రాజీ వద్దు. ప్రజల తరపున గొంతు విప్పే విషయంలో ఎక్కడా తగ్గాల్సిన అవసరం లేదు. రాజకీయాల్లో మనం విలువలు, విశ్వసనీయత పాటిస్తున్నాం కాబట్టే ఎన్నో క్లిష్ట పరిస్థితులు అధిగమించాం. అసెంబ్లీలో మనం తప్ప వేరే ప్రతిపక్షం లేదు. ప్రతిపక్ష హోదా విషయంలో అధికార పార్టీ వైఖరిని ప్రజలకు తేటతెల్లం చేసేందుకే ఇవాళ అసెంబ్లీకి వెళ్లాం. మనకు ప్రతిపక్ష హోదా ఇస్తే.. హక్కుగా మనకు



సమయం ఇవ్వాల్సి వస్తుంది. సభా నాయకుడికి దాదాపు సమానమైన స్థాయిలో సమయం ఇవ్వాల్సి ఉంటుంది. అందుకనే ప్రతిపక్ష హోదాను ఇచ్చేందుకు ముందుకు రావడం లేదు. ఆ విధంగా ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారు. సభలో ప్రతిపక్షం స్వరం వినాలి. తప్పులుంటే సరిదిద్దుకోవాలి. కాగా, సమావేశంలో మాట్లాడిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కూటమి ప్రభుత్వం అన్యాయంగా ఇళ్ల పట్టాలు రద్దు చేస్తోందని ప్రస్తావించారు. దీనిపై స్పందించిన వైయస్ జగన్.. మన హయాంలో 31 లక్షల మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చాం. పార్టీలు చూడకుండా, పక్షపాతం లేకుండా ఇళ్ల పట్టాలు ఇచ్చాం. ఎవరైనా ఇల్లు కట్టుకోకపోతే ప్రభుత్వమే వారికి ఇల్లు మంజూరు చేసి ఇవ్వాలి. అంతేకానీ పేదలపై కక్ష కట్టి పట్టాలు రద్దు చేయడం ఏంటి? పట్టాలు రద్దు చేస్తే తప్పకుండా కోర్టును ఆశ్రయిస్తాం. కాలనీలు పేర్లు కూడా మారుస్తున్నారని కూడా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ప్రస్తావించగా.. ఎవరు ఇళ్లస్థలాలిచ్చారో, ఎవరు కాలనీలు ఏర్పాటు చేశారో ప్రజలకు తెలుసు. విజయవాడలో అంబేద్కర్ స్మృతివనాన్ని మనమే నిర్మించాం. కానీ పేరు తీసేయాలన్న ఉద్దేశంతో ఏకంగా అంబేద్కర్ విగ్రహం మీదే దాడికి దిగారు. ప్రభుత్వ ఆదేశాలతోనే అదంతా జరిగింది. అధికారులే స్వయంగా దానికి ఒడిగట్టారు. మరి స్మృతివనం ఎవరు కట్టారో ప్రజలకు తెలియదా? ప్రత్యక్ష నగదు బదిలీ (డీబీటీ) ద్వారా ప్రజలకు రూ.2.73 లక్షల కోట్లు ఇచ్చి మంచి చేశాం. మనమిచ్చిన పథకాలన్నీ రద్దు చేశారు. నోటి దాకా వచ్చిన కూడును తీసేశారు. టీడీపీ వాళ్లు ఇస్తామన్న పథకాలన్నీ మోసాలుగా మిగిలాయని ఈ సందర్భంగా వైయస్ జగన్ గుర్తు చేశారు.

# ఏపీకి టెస్లా కంపెనీ

**విజయవాడ :** ప్రపంచ ప్రఖ్యాత గాంచిన టెస్లా కంపెనీ ఆంధ్రప్రదేశ్ కు వచ్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఇటీవల ప్రధాని నరేంద్ర మోదీ అమెరికా పర్యటనలో టెస్లా కంపెనీ ఎలాన్ మస్క్ తో సమావేశమయినప్పుడు భారత్ కు వచ్చేందుకు అంగీకారం కుదిరింది. అయితే న్యూ ఢిల్లీ, ముంబయిలో టెస్లా కంపెనీ కార్యాలయాలను ప్రారంభించడమే కాకుండా అందుకు అవసరమైన సిబ్బందిని కూడా నియమించేందుకు టెస్లా కంపెనీ సిద్ధమయింది. ఢిల్లీతో పాటు ముంబయిలో తొలుత షోరూంలను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. అయితే టెస్లా కంపెనీ వాహనాల తయారీ పరిశ్రమ ఎక్కడ ఏర్పాటు చేస్తుంది చెప్పలేదు. అందుకోసం మహారాష్ట్ర, గుజరాత్, తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాలు పోటీ పడుతున్నాయి అయితే ఎలాన్ మస్క్ మదిలో ఆంధ్రప్రదేశ్ లో ఏర్పాటు చేయడంపై సానుకూలతగా ఉన్నారని చెబుతున్నారు. ఏపీ ప్రభుత్వం ఇస్తున్న రాయితీలతో పాటు ఇప్పటికే అనంతపురంలో కియా పరిశ్రమ కార్ల ఉత్పత్తిని తయారు చేస్తూ గణనీయమైన ప్రగతిని సాధించింది. అనంతపురం జిల్లాలో ఉన్న ఈ పరిశ్రమ కు దగ్గరలోనే బెంగళూరు ఉండటంతో కార్ల రవాణా కూడా సులువుగా మారనుంది. అనేకచోట్లకు కార్గో విమానాల ద్వారా పంపేందుకు సులువుగా మారింది. దీంతో పాటు చిత్తూరు జిల్లాలోని శ్రీసిటీని కూడా పరిశీలనలో ఉందంటున్నారు. ఇది తమిళనాడుకు దగ్గరగా ఉండటం, అంతర్జాతీయ ఎయిర్ పోర్టు, సముద్రం ద్వారా కార్లను పంపే సౌకర్యం ఉండటంతో దీనిని కూడా పరిశీలిస్తున్నారని తెలిసింది. అయితే దీనిపై ఇంకా క్లారిటీ రాలేదు. అయితే చంద్రబాబు ఈ విషయంలో రెండడుగులు ముందుకు వేసి టెస్లా కంపెనీని ఏపీకి తెచ్చేందుకు అన్ని రకాల ప్రయత్నిస్తున్నారు. పొలిటికల్ లాబీయింగ్ తో పాటు తనకున్నఅనుభవాన్నిజోడించి టెస్లా కంపెనీని ఏపీకి తీసుకు వచ్చి ప్రత్యర్థుల నోళ్లను మూయించాలని భావిస్తున్నారు. గత ఏడాది అమెరికాలో పర్యటించిన మంత్రి నారా లోకేశ్ కూడా టెస్లా సీఎఫ్ఓవైభవ్ తనేజాకు ఏపీలో సానుకూలపరిస్థితులు వివరించారు. ప్రెజెంటేషన్ కూడా ఇచ్చారు. టెస్లా అధినేత ఎలాన్ మస్క్ తో సంబంధాలున్న వారందరితో పెద్దయెత్తున లాబీయింగ్ చేయించేందుకు సిద్ధపడుతున్నారు. స్లా ఎలక్ట్రిక్ వాహనాల తయారీ ప్లాంట్ కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గట్టిగా కృషిచేస్తున్నట్లు ఎకనమిక్ టైమ్స్ తన కథనంలో పేర్కొంది. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక అభివృద్ధి బోర్డు ఆంధ్రప్రదేశ్‌ను టెస్లాకు అనువైన గమ్యస్థానంగా మార్చుతున్నట్లు తెలిపింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న పోర్టుల అనుసంధానం, భూమి లభ్యత.. టెస్లా ప్లాంట్ ఏర్పాటుకు ఉపయోగపడతాయని ఏపీ ప్రభుత్వం తెలియజేసినట్లు సమాచారం. మరోవైపు 2024 అక్టోబర్‌లోనే టెస్లా కంపెనీతో ఏపీ ప్రభుత్వం చర్చలు ప్రారంభించింది. అప్పట్లో అమెరికాలో పర్యటించిన మంత్రి నారా లోకేష్ టెస్లా సీఎఫ్‌వో వైభవ్ తనేజాతో భేటీ అయ్యారు. ఈ విషయంపై చర్చించారు. తాజాగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఎలాన్ మస్క్ భేటీతో ప్లాంట్ ఏర్పాటు అంశం మరోసారి తెరపైకి వచ్చింది. మరోవైపు టెస్లా కంపెనీని ఆకర్షించేందుకు ఏపీ ప్రభుత్వం పలు ప్రోత్సాహకాలు ఆఫర్ చేసినట్లు తెలిసింది. అవసరమైన భూమిని సైతం అందించేందుకు సిద్ధమైనట్లు సమాచారం. అయితే టెస్లా కంపెనీ తొలుత కార్ల దిగుమతిపైనే ఫోకస్ పెట్టినట్లు సమాచారం. ఆ తర్వాతే పూర్తి స్థాయి తయారీ ప్లాంట్ ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు తెలిసింది. మరి ఏపీ ప్రభుత్వం తీసుకుంటున్న చొరవ ఏ మేరకు వర్కవుట్ అవుతుంది.. టెస్లా కంపెనీ ఏపీకి వస్తుందా అనేది ఆసక్తికరంగా మారింది. మరోవైపు ఏపీలో ఇప్పటికే కియా కార్ల పరిశ్రమ ఏర్పాటైన సంగతి తెలిసిందే. అనంతపురం జిల్లాలో కియా కార్ల ప్లాంట్ ఏర్పాటు చేసింది. ఈ ప్లాంట్ నుంచి ఇప్పటికే కార్ల ఉత్పత్తి, అమ్మకాలు కూడా జరుగుతున్నాయి. నిజంగా ఏపీ టెస్లాకు వస్తే మాత్రం చంద్రబాబు అధికారం చేపట్టిన తొలి ఏడాది పెట్టుబడుల రంగంలో అద్భుతమైన ప్రగతిని సాధించినట్లే. ఈ విషయం నేషనల్ మీడియాలో కూడా రావడంతో ఇతర రాష్ట్రాల

## ప్రతిపక్షమంటే ప్రజల పక్షం

-మొదటిపేజీ తరువాయి

వైయస్‌ఆర్‌సీపీ సభ్యులు ఆందోళనకు దిగారు. ప్రజా సమస్యలు వినిపించేందుకు ప్రధాన ప్రతిపక్ష హోదా ఇవ్వాలని, రెడ్‌బుక్ రాజ్యాంగం నుంచి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని నినాదాలు చేశారు. అయినా స్పందన లేకపోవడంతో వైయస్‌ఆర్‌సీపీ నిరసనకు దిగింది. ఈ క్రమంలో వైయస్ జగన్ నేతత్వంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలంతా సభ నుంచి వాకౌట్ చేసి బయటకు వచ్చేశారు. అనంతరం మీడియా పాయింట్ వద్ద బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ..ఇవాళ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. వైయస్‌ఆర్‌సీపీకి ప్రతిపక్ష హోదా ఇవ్వాలని కోరితే ఇటు గవర్నర్ నుంచి, అటు స్పీకర్ నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో.. గవర్నర్ ప్రసంగాన్ని వైయస్‌ఆర్‌సీపీ బాయ్‌కాట్ చేసిందని తెలిపారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని సభలో కోరామన్నారు. ప్రతిపక్షమంటే ప్రజల పక్షమని, ప్రతిపక్ష హోదా ఇవ్వాలని గవర్నన్ ప్రసంగంలో డిమాండ్ చేశామన్నారు. సభలో ఉండేది ఒకటి అధికార పక్షం, మరొకటి ప్రతిపక్ష పక్షమన్నారు. ఆ హోదాకు ఎంతో విలువ ఉంటుందని, ప్రజల గొంతుక వినపడాలంటే.. మాకు ప్రతిపక్ష హోదా ఇవ్వా ల్సిందేనని ఖరాకండిగా చెప్పారు. ప్రజలు, రైతుల కష్టాలు చెప్పాలంటే ప్రతిపక్షం ఉండాల్సిందే అన్నారు. అందుకే వైయస్‌ఆర్‌సీపీకి ప్రతిపక్ష హోదా ఇవ్వాలని ముక్తకంఠంతో నినదించామన్నారు.

రాష్ట్రంలో ప్రజలు చాలా ఇబ్బందుల్లో ఉన్నారని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. రైతుల బాధలపై ప్రభుత్వం నుంచి ఎలాంటి చర్యలు లేవని మండిపడ్డారు. కేంద్రంతో మాట్లాడుతున్నాం.. ప్రయత్నిస్తున్నాం అని మాత్రమే చంద్రబాబు చెబుతున్నారని, ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ధ్వజమెత్తారు. మిర్చికి వెంటనే మద్ధతు ధర ప్రకటించాలని మేం రైతుల తరఫున పోరాడితే కేసులు పెడుతున్నారని ఆక్షేపించారు. రైతుల సమస్యలకు ఎన్నికల కోడ్ అడ్డొస్తుందని, మ్యూజికల్ నైట్ లకు ఎన్నికల కోడ్ వర్తించదా అని ప్రశ్నించారు. కూటమి గ్యారెంటీ అంటేనే మోసం అని అర్థం అవుతుందన్నారు. తొమ్మిది నెలలు గడుస్తున్నా సూపర్ సిక్స్ హామీల అమలు నోచుకోలేదన్నారు. అందుకే ప్రజా సమస్యలపై క్షేత్ర స్థాయిలో పోరాటం చేస్తామని, ప్రభుత్వ చొక్కా పట్టుకుంటామని హెచ్చరించారు.

## జనసేన ఉండగా ప్రతిపక్షం ఎలా ఇస్తారు?

-మొదటిపేజీ తరువాయి

హోదా ఎలా ఇస్తారు?. జనసేన కంటే ఒక్క సీటు వచ్చి ఉన్నా వాళ్లకు ప్రతిపక్ష హోదా దక్కేది. ఓట్ల శాతం ప్రకారం ప్రతిపక్ష హోదా కావాలని అనుకుంటే గనుక జర్మనీకి వెళ్లాలి. ఎందుకంటే అక్కడ మాత్రమే అది సాధ్యమవుతుంది. ఇవాళ గవర్నర్ ప్రసంగాన్ని వైఎస్సార్‌సీపీ బహిష్కరించడం కరెక్ట్ కాదు. అది ఎవరో ఇచ్చేది కాదు. గౌరవీనయులైన సీఎం చంద్రబాబుగారి చేతిలో అది లేదు. దానికి రూల్స్ రెగ్యులేషన్స్ ఉన్నాయి. ఈ ఐదేళ్లలో మీకు ప్రతిపక్ష హోదా ఇవ్వబడదు. దానికి మీరు ప్రిపేర్ అవ్వండి" అని పవన్ వైఎస్సార్‌సీపీని ఉద్దేశించి అన్నారు.

"వైకాపా సభ్యులు ప్రతిపక్ష హోదా కోరుతున్నారు. సభలో రెండో అతిపెద్ద పార్టీ జనసేన. మాకంటే ఒక్క సీటు ఎక్కువ వచ్చినా వాళ్లకి ఆ హోదా దక్కేది. ప్రతిపక్ష హోదా ఇవ్వకపోతే సభను అడ్డుకుంటామని చెప్పడం సరికాదు. ప్రజలు ఇచ్చిన 11 సీట్లను గౌరవించి అసెంబ్లీకి రండి.. సమస్యలు, ప్రభుత్వ లోటుపాట్లు తెలియజేయండి. సంఖ్యకు అనుగుణంగా స్పీకర్ సమయం కేటాయిస్తారు. వైకాపా సభ్యులు హుందాగా ప్రవర్తించాలి. సభకు రాగానే ఆందోళన చేయడం ఆ పార్టీ దిగజారుడుతనానికి నిదర్శనం. ఫిక్స్ అయిపోండి.. 11 సీట్లతో ఈ ఐదేళ్లూ వైకాపాకు ప్రతిపక్ష హోదా రాదు. వాళ్లని అవమాన పరచాలనో.. తగ్గించాలనో కాదు. ఆ హోదా ఇవ్వడానికి నిబంధనలు ఉన్నాయి. దాన్ని దృష్టిలో పెట్టుకుని వైకాపా సభ్యులు ప్రవర్తించాలి. ఓట్ల శాతాన్ని దృష్టిలో పెట్టుకుంటే వారు జర్మనీ వెళ్లిపోవాలి" అని పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు.

ఆయన నాయకత్వం చాలా అవసరం.. పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు

అమరావతి: "ఒక వ్యక్తి ధైర్యం మెజార్టీ కలిగిస్తుంది" లీ క్వాన్ యూ దీనికి పరిపూర్ణ చిహ్నం, సంపూర్ణ సంకల్పం, నాయకత్వం ద్వారా దేశం ఆకాంక్షలను వాస్తవంగా మారుస్తుందని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. సింగపూర్ సాధారణ మత్స్యకార గ్రామం నుంచి గ్లోబల్ పవర్‌హౌస్‌కు ప్రయాణించడం గొప్ప అని కొనియాడారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్‌లో పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు. లీ క్వాన్ యూ దూరదృష్టి, నాయకత్వం, సంకల్పానికి నిదర్శనమని ప్రశంసించారు. హార్డ్ ట్రూత్స్ మరియు వన్ మ్యాన్స్ వ్యూ ఆఫ్ ది వరల్డ్ అనే ఆలోచనాత్మక బహుమతి కోసం రిపబ్లిక్ ఆఫ్ సింగపూర్ కాన్సులేట్ జనరల్ మిస్టర్ ఎడ్గార్ పాంగ్ మరియు కాన్సుల్ శ్రీమతి వైష్ణవికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ అమూల్యమైన పుస్తకాలు పాలన, నాయకత్వం గురించి లోతైన అంతర్దృష్టులను అందిస్తాయని చెప్పుకొచ్చారు. సింగపూర్, ఆంధ్రప్రదేశ్ మధ్య భాగస్వామ్య పురోగతి భవిష్యత్తును నిర్మించడానికి మా సంబంధాలను బలోపేతం చేయడానికి ఎదురు చూస్తున్నామని అన్నారు. ఇది భారతదేశ సంబంధాన్ని బలోపేతం చేస్తుందని పవన్ కల్యాణ్ తెలిపారు.

# వైసీపీలో నెంబర్ 2 ఎవరు...

విజయనగరం

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో నెంబర్ 2 ఎవరు? విజయసాయిరెడ్డి స్థానాన్ని భర్తీ చేసేది ఎవరు? పొలిటికల్ సర్కిల్లో ఇదే ఆసక్తికర చర్చ. ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత చాలామంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు పార్టీకి గుడ్ బై చెబుతున్నారు. ఇప్పటికీ అదే పరంపర కొనసాగుతోంది. రాజ్యసభ సభ్యులతో పాటు ఎమ్మెల్సీలు సైతం పదవులకు రాజీనామా చేశారు. పార్టీలో నెంబర్ 2 అంటూ గుర్తింపు పొందిన విజయసాయిరెడ్డి సైతం రాజీనామా చేశారు. ఏ రాజకీయ పార్టీలో చేరలేదు. వ్యవసాయం చేసుకుంటానని చెప్పుకొచ్చారు. అయితే విజయసాయిరెడ్డి తర్వాత ఆ స్థాయిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో పావులు కదిపిన నేత ఎవరు అంటే మాత్రం సమాధానం దొరకడం లేదు. వాస్తవానికి నెంబర్ 2 అంటూ విజయ సాయి రెడ్డితర్వాత చాలామంది ఉండేవారు. ముఖ్యంగా సజ్జల రామకృష్ణారెడ్డి ప్రముఖంగా వ్యవహరించేవారు. పార్టీతో పాటు ప్రభుత్వంలో చాలా యాక్టివ్ గా పని చేసేవారు. జగన్మోహన్ రెడ్డి సైతం ఎంతో ప్రాధాన్యం ఇచ్చేవారు. ఒకానొక దశలో విజయసాయిరెడ్డిని సైడ్ చేసి నెంబర్ 2 స్థానాన్ని ఆక్రమించుకున్నారు సజ్జల రామకృష్ణారెడ్డి. అయితే ఎన్నికల ఫలితాల అనంతరం సజ్జల యాక్టివ్ తగ్గించారు. జగన్మోహన్ రెడ్డి ప్రాధాన్యమిస్తున్న మునుపటిలా యాక్టివ్ గా లేరు. దీంతో నెంబర్ 2 స్థానం అనేది ఖాళీగా ఉండిపోయింది. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వంటి సీనియర్ ఉన్న ఆయన కుమారుడు మిధున్ రెడ్డి ఢిల్లీ వ్యవహారాలు చూస్తున్నారు. కేవలం తెర వెనుక వ్యూహాలను మాత్రమే పెద్దిరెడ్డి రచించగలరు. అయితే ఇప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో నెంబర్ 2 అంటే గుర్తుకొస్తున్నారు బొత్స సత్యనారాయణ. ఆయన మాజీ మంత్రి, ఆపై ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా పనిచేశారు. ప్రస్తుతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో లీడ్ రోల్ పోషిస్తున్నారు. ఉభయగోదావరి జిల్లాల పార్టీ కోఆర్డినేటర్ గా ఉన్నారు. ఆపై విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అయ్యారు. క్యాబినెట్ హోదాతో సమానమైన శాసనమండలిలో విపక్ష నేతగా కొనసాగుతున్నారు. తరచూ మీడియా ముందుకు వస్తున్నారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతున్నారు. బొత్స సత్యనారాయణ తో సమకాలీకులైన నాయకులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు. కానీ వారు ఎవరు ముందుకు రావడం లేదు.

ప్రస్తుతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలపై దాడులతో పాటు కేసులు పెరుగుతున్నాయి. మరోవైపు జగన్మోహన్ రెడ్డి భద్రతపై కూటమి ప్రభుత్వం వివక్ష చూపుతోంది. దీనిపై తాజాగా గవర్నర్కు ఫిర్యాదు చేసింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బృందం. దానికి సారథ్యం వహించారు బొత్స సత్యనారాయణ. మీడియా ముందుకు వచ్చి కూడా మాట్లాడారు. విశాఖలో ప్రత్యేక ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేశారు. దీంతో పార్టీలో ఇప్పుడు నెంబర్ 2 పాత్రలో బొత్స సత్యనారాయణ ఉన్నట్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వర్గాల్లో ప్రచారం నడుస్తోంది. జగన్మోహన్ రెడ్డి సైతం బొత్సకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలుస్తోంది.

షణ్ముఖ వెలుగు
ePaper
www.shanmukhavelugu.com
3 25.02.25
మంగళవారం

షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం



# బాల కార్మికురాలే ఉపాధి కూలీ

**చిన్నారులను పనికి తీసుకువెళుతున్న వైనం**
**అంతా నా ఇష్టంగా ఫీల్డ్ అసిస్టెంట్ వ్యవహారం**
**ముటుకుల పంచాయతీలో ఇదీ పరిస్థితి**
**జాబ్‌కార్డు నిబంధనలకు తిలోదకాలు**
**రాజకీయ అండదండలతో యథేచ్ఛగా నిధులు మళ్లింపు**
**చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు**

**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, ఫిబ్రవరి 24)**

ప్రతి ఒక్కరూ చదువుకోవాలని ప్రభుత్వాలు కోట్లు ఖర్చు చేస్తున్నాయి. బాల కార్మికులను వినియోగించిన వ్యాపార సంస్థల పై దాడులు చేసి మరీ బాల కార్మికులను పాఠశాలలకు చేరుస్తున్నాయి. అయితే ఓ ప్రభుత్వ పథకంలో బాల కార్మికురాలి చేత పని చేయించడమే కాక ఆ ఫోటోను ప్రభుత్వ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసినా కింది స్థాయి నుంచి పై స్థాయి వరకూ ఏ అధికారి పట్టించుకోలేదంటే అధికారుల పనితీరు ఏ విధంగా ఉందో స్పష్టం అవుతుంది. వివరాల్లోకి వెళితే బాల కార్మికులను ఉపాధి హామీ పనుల్లో పెడుతున్న ముటుకుల పంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్ వ్యవహారం స్థానికులను విస్మయానికి గురిచేస్తుంది. ఉపాధి హామీలో నిధులు మళ్లింపు, అర్హత లేని వారిని ఉపాధి హామీ పనికి తీసుకెళ్లడం, చివరికి చిన్నారులను సైతం పనిలో పెట్టుకోవడం వెరసి ఫీల్డ్ అసిస్టెంట్ పై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. ఇంత జరుగుతున్నా ఉన్నతాధికారులు జోక్యం చేసుకోకపోవడం పై వారి వాటా ఎంత ఉందనే పలు అనుమానాలు ప్రజల్లో వినిపిస్తుంది.

### 18 ఏళ్ల లోపు వారిని పనిలోకి తీసుకెళ్లడం నిషేధం

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 18 సంవత్సరములు నిండిన వారికి జాబ్ కార్డు కల్పిస్తారు. జాబ్ కార్డు ఉన్న వ్యక్తులు మాత్రమే పనికి వెళ్లి ఒక ఆర్థిక సంవత్సరంలో ఒక కుటుంబానికి ఉపాధి హామీ సిబ్బంది వంద రోజులు పని కల్పిస్తారు. ఉపాధి హామీ పథకంలో యంత్రాలను ఉపయోగించడం కానీ 18 ఏళ్ల లోపు వారిని పనిలోకి తీసుకువెళ్లడం నిషేధం. ఇలా తీసుకువెళ్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటారు. యంత్రాలను ఉపయోగించిన, 18 సంవత్సరాల లోపు వారిని లేదా బాల కార్మికులను పనులకు తీసుకువెళ్లిన వారిని ఉద్యోగం నుంచి తొలగిస్తారు. లేదా సస్పెండ్ చేస్తారు.

### అంతా నా ఇష్టం అంటున్న ఫీల్డ్ అసిస్టెంట్

నిబంధనలు పట్టించుకోని ముటుకులు ఫీల్డ్ అసిస్టెంట్ తన ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఫిబ్రవరి నెలలో పుల్లలచెరువు మండలం ముటుకుల పంచాయతీలో కామిరెడ్డి చెరువులో ఉపాధి హామీ పని చేపట్టారు. ఈ పనిలో ఫిబ్రవరి 10వ తేదీ మస్టర్ రోల్ నెంబర్ : 25371న స్వయాన ఫీల్డ్ అసిస్టెంట్ తీసిన ఫోటోలో ఒక బాలికను పనిలోకి తీసుకువెళ్లారు. ఆ బాలిక పేరు పెరుసోముల రూపా(12) తండ్రి పేరు కృష్ణ. ఆ బాలికను ఉపాధి హామీ పనిలోకి తీసుకువెళ్లి ఉపాధి హామీ పని చేసినట్లుగా ఫోటోలు తీసి సర్వర్‌లో అప్లోడ్ చేశాడు. 14 ఏళ్ల లోపు పిల్లలు బాల కార్మిక చట్టం కిందికి వస్తారు. వాళ్ళని పనిలోకి పెడితే ఆరు నెలల జైలు శిక్ష కూడా పడే అవకాశం ఉంటుందని చట్టాలు చెబుతున్నాయి. ఈ విషయాలన్నీ తెలిసే ఫీల్డ్ అసిస్టెంట్ ఎవరూ ఏమి చేయలేరు అనే ధీమాతోనే బాల కార్మికులతో పనులు చేపిస్తున్నాడని గ్రామ ప్రజలు తెలియజేస్తున్నారు. గతంలో హౌసింగ్ సాంక్షన్ అయిన లబ్ధిదారుల డబ్బులను తన పేరు మీద, తన భార్య పేరు మీద పేమెంట్ చేయించుకున్న విషయం బయటకు వచ్చినా అతని పై చర్యలు మాత్రం ఇంత వరకు తీసుకోలేదంటే అధికారులు తీరు ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇప్పుడు మరలా బాల కార్మికులని పనిలో పెట్టిన ఫీల్డ్ అసిస్టెంట్ పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటారా లేక తూతూ మంత్రంగా మందలించి వదిలేస్తారో వేచి చూడాల్సిందే మరి...!



View daily attendance taken at the work site (Through NMMS App)

Print Excel

**State :** ANDHRA PRADESH **District :** PRAKASAM **Block :** Pullalacheruvu **Panchayat :** MUTUKULA

**Work Code :** 0208002013/DP/GIS/991784 **Work Name :** Renovtion of Community Ponds for Comm mutukula gp mutukula kambi reddy cheruvu **Msr No. :** 25371

**Group Photo 1**

Uploaded Group Photo-1

Click here for large image

Timestamp for Photo-1

Taken : **10 Feb 2025 08:40:29:000**

Uploaded : **10 Feb 2025 12:47:02:983**

Geo Co-ordinates: **16.1653064,79.5238598**

Taken by: **Gadde Soma Sankar**

Designation: **Gram Panchayat Level**

Second Photo is not uploaded!

| S.No | Job Card No | Worker Name | Attendance Date | Present/Absent |
|---|---|---|---|---|
| 1 | AP-08-002-013-014/010014 | Benjimen | 10 Feb 2025 00:00:00:000 | Present |
| 2 | AP-08-002-013-014/010035 | Kasaiah | 10 Feb 2025 00:00:00:000 | Present |
| 3 | AP-08-002-013-014/010035 | Pitchaiah | 10 Feb 2025 00:00:00:000 | Present |
| 4 | AP-08-002-013-014/010035 | Sunitha | 10 Feb 2025 00:00:00:000 | Present |
| 5 | AP-08-002-013-014/010038 | Sundaramma | 10 Feb 2025 00:00:00:000 | Present |

# జబ్బు చేసింది..!!

**పెద్దాసుపత్రిలో ఇబ్బందులు పడుతున్న రోగులు**
**పట్టించుకోని పాలకులు..అందని భరోసా**



**(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, ఫిబ్రవరి 24)**

ఒంగోలు నగరంలోని ప్రభుత్వ రిమ్స్ ఆసుపత్రి (జీజీహెచ్)కి జబ్బు చేసింది. దానిని బాగు చేసేందుకు ఎటువంటి చర్యలు కనిపించడం లేదు. సర్కారు ఆసుపత్రుల్లో పేదలకు కార్పొరేట్ వైద్యం అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుండగా ఇక్కడ మాత్రం పరిస్థితి దారుణంగా ఉంది. ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వచ్చే రోగులకు అత్యవసరం (క్యాజువాలిటీ)లో వైద్యసేవలు అంతంతమాత్రంగానే అందుతున్నాయి. డ్యూటీ డాక్టర్లు, స్పెషలిస్ట్‌లు అందుబాటులో లేకపోవడంతో బాధితులు ప్రైవేటు ఆసుపత్రులకు పరుగులు పెట్టాల్సి వస్తోంది. జీజీహెచ్‌లో అన్ని వ్యాధులకూ స్పెషలిస్ట్ వైద్యులు ఉన్నప్పటికీ మెరుగైన సేవలు మఅగ్యమయ్యాయి. పెద్దాసుపత్రిలో వైద్యం లభించక, ప్రైవేటు ఆసుపత్రుల్లో అయ్యే ఖర్చులు భరించలేక పేదలు అల్లాడుతున్నారు.

### పేరుకే పెద్దాసుపత్రి

పేదల పెద్దాసుపత్రిగా ఉన్న జీజీహెచ్‌లో మొక్కుబడి వైద్యసేవలు లభిస్తుండటంతో

4

# ట్రాన్స్‌ఫార్మర్ దొంగతనం కేసుల్లో ముద్దాయిలు అరెస్ట్

**588 కిలోల కాపర్ వైరు స్వాధీనం**
**మీడియాకు వివరాలు వెల్లడించిన దర్శి డిఎస్పీ లక్ష్మీనారాయణ**



**(షణ్ముఖ వెలుగు, దర్శి, ఫిబ్రవరి 24)**

ట్రాన్స్‌ఫార్మర్ దొంగతనం కేసుల్లో 6 గురు ముద్దాయిలను దర్శి సబ్ డివిజన్ పోలీసులు అరెస్ట్ చేశారు. ముద్దాయిల నుంచి దర్శి సబ్ డివిజన్ పరిధిలోని 9 మండలాల్లోని 23 కేసుల్లో 72 ట్రాన్స్‌ఫార్మర్ల నుంచి దొంగలించిన 588 కిలోల కాపర్ వైరును స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్పీ లక్ష్మీ నారాయణ తెలిపారు. సోమవారం స్థానిక డిఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేసు ఛేధించిన వివరాలు ఆయన వెల్లడించారు.

### ముద్దాయి పై ట్రాన్స్‌ఫార్మర్ దొంగతనం కేసులు

ముద్దాయి దేవరకొండ శేషారావు గతంలో ఒంగోలు తాలూకా, ముండ్లమూరు, తాళ్ళూరు, దర్శి తదితర పోలీస్ స్టేషన్‌లలో ట్రాన్స్ ఫార్మర్ దొంగతనం కేసులు ఉన్నాయని తెలిపారు. ఆ కేసులలో వాయిదాలకు వెళుతూ కొద్ది రోజులు కూలి పనులకు వెళుతూ తన యొక్క ఆరోగ్యం సరిగా లేక కూలి పనులు చేయలేక ఇల్లు గడవడం కష్టంగా ఉండేది. ఈ క్రమంలో తను గతంలో దొంగతనాలు చేసి రాగి తీగను అమ్ముతున్న ఒంగోలుకు చెందిన పాత ఇనుపకొట్టు యజమాని పోగట్ట నాంచారయ్య అనే వ్యక్తిని కలవగా, అతను కొంతమందిని చూసుకొని ఒక టీమ్‌గా ఏర్పడి మరలా ట్రాన్స్‌ఫార్మర్ దొంగతనాలు చేసి రాగి తీగ తీసుకొని వచ్చి తనకు ఇస్తే మీకు డబ్బులు ఇస్తానని చెప్పగా, ఇతర ముద్దాయిలను కలుపుకొని ముద్దాయి దేవరకొండ శేషారావు టీంగా ఏర్పాటు చేసుకొని, ఒంగోలుకు చెందిన పాత ఇనుపకొట్టు యజమాని (తరువాయి 4లో...)

# పీ4 సర్వేను వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా**

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 24)**

పీ4 సర్వేను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టరు ఏ తమీమ్ అన్సారియా ఆదేశించారు. సోమవారం ప్రకాశం భవనం నుంచి మండల స్థాయి అధికారులో అభివృద్ధి కార్యక్రమాలపై ఆమె వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ మార్చి ఒకటో తేదీన పెన్షన్‌ల పంపిణీ ఉంటుందని, రెండో తేదీ ఆదివారం అయి నందున ఈ సర్వేను ఈ వారం లోనే పూర్తి చేయాలని స్పష్టం చేసారు. క్షేత్ర స్థాయిలో సచివాలయ సిబ్బంది మరింత చురుకుగా పని చేయాలని ఆమె దిశా నిర్దేశం చేసారు. అదేవిధంగా పెన్షన్ ల పంపిణీ సమయంలో నగదు విషయంలో జాగ్రత్తగా ఉండాలని సచివాలయ సిబ్బందిని హెచ్చరించారు. లబ్ధిదారులతో నిర్లక్ష్యంగా ప్రవర్తించినా సహించబోనని స్పష్టం చేసారు. ఎంఎస్ఎంఈ సర్వే మార్చి 15 నాటికి పూర్తి చేయాలని చెప్పారు. ఉపాధి హామీ పథకంలో ఫారం పాండ్స్ తవ్వకాలపై మరింత దృష్టి పెట్టాలని కలెక్టరు అన్నారు. లేబర్ మొబిలైజేషన్ పైనా, సగటు వేతనం పెంపుపైనా ప్రత్యేక దృష్టి పెట్టాలని దిశానిర్దేశం చేసారు. అదేవిధంగా ఇంకుడు గుంతలను కూడా త్వరగా పూర్తి చేసేలా పర్యవేక్షించాలని చెప్పారు. గృహ నిర్మాణ పథకంలో లబ్ధిదారులు వేగంగా ఇళ్ళు నిర్మించుకునేందుకు అవసరమైన పొజిషన్ సర్టిఫికెట్లను త్వరగా మంజూరు చేయాలని కలెక్టరు ఆదేశిందారు. ఇళ్ళ నిర్మాణంలో స్పష్టమైన పురోగతి ఉండాలని చెప్పారు. బడుగు బలహీన వర్గాల వారికి ప్రభుత్వం అదనంగా ఇచ్చే ఆర్థిక సహాయం పై అవగాహన కల్పించాలన్నారు. గ్రామాలలో పారిశుధ్యాని అధిక ప్రాధాన్యం ఇవ్వాలని, ఎస్‌డబ్ల్యూపీసీ షెడ్ల నిర్వహణ, తాగు నీటి ఫ్లోరినేషన్ విషయాలలో నిర్లక్ష్యం వహిస్తే సహించబోనని స్పష్టం చేసారు. ఈ సమావేశంలో డీఆర్వో బి.చిన ఓబులేసు, డీపీవో వెంకట నాయుడు, జెడ్పీ సీఈవో చిరంజీవి, హౌసింగ్ పీడీ శ్రీనివాస ప్రసాద్, డ్వామా పీడీ జోసఫ్ కుమార్, జిల్లా పరిశ్రమల కేంద్రం జీఎం శ్రీనివాసరావు, ఆర్‌డబ్ల్యూఎస్‌ఈ బాల శంకరరావు, సీపీవో వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.






షణ్ముఖ
వెలుగు

ePaper
www.shanmukhavelugu.com

4 | 25.02.25
మంగళవారం

# జబ్బు చేసింది..!!

జనం ఉసూరుమంటూ వెనుతిరుగుతున్నారు. ప్రతి రోజూ సాయంత్రం 4 నుంచి మరుసటి రోజు ఉదయం 8 గంటల వరకు రోగుల నాడి పట్టుకుని పరీక్షించే వారే కరువయ్యారు. ఆయా స్పెషలిస్ట్ డాక్టర్లు డ్యూటీలో ఉండకపోగా క్యాజువాలిటీ పరిస్థితి కూడా అదేవిధంగా ఉంది. ఇక్కడ డాక్టర్‌లుగా కొనసాగుతున్న కొందరు ఎక్కువగా సొంత ప్రైవేటు ఆస్పత్రులకే పరిమితమవుతున్నారన్న విమర్శలు ఉన్నాయి. మరో వైపు అత్యధిక శాతం రోగులను చూడకుండానే గుంటూరు జీజీహెచ్‌కు, మరికొన్ని రకాల అత్యవసర వైద్యసేవలకు స్థానిక ప్రైవేటు ఆసుపత్రులకు సిఫారసు చేస్తున్నారు.

**నిబంధనల ప్రకారం**

నిబంధనల ప్రకారం ఉదయం 8 నుంచి 2 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి 8 గంటల వరకు, రాత్రి 8 నుంచి ఉదయం 8 గంటల వరకూ డ్యూటీ డాక్టర్లు అందుబాటులో ఉండాలి. వారు ప్రాథమికంగా వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం ఆయా జబ్బును గుర్తించి సంబంధిత స్పెషలిస్ట్ డాక్టర్‌కు సమాచారం అందిస్తే వారు ప్రత్యేక సేవలు అందించాలి. స్పెషలిస్ట్ డాక్టర్లు రోజుకు ఒకరు చొప్పున సాయంత్రం 4 నుంచి ఉదయం 8 గంటల వరకూ పూర్తి సమయం అత్యవసర వైద్య విభాగంలోనే ఉండాలి. కానీ ఆ పరిస్థితి కనిపించడం లేదు. జీజీహెచ్‌లో విధుల్లో ఉండే డ్యూటీ నర్సులు, హౌస్ సర్జన్‌లు అత్యవసరంగా వచ్చే వారికి ప్రాథమిక చికిత్స చేసి ప్రైవేటుకు తరలించడం సర్వసాధారణమైంది.

**క్యాజువాలిటీలో విధులు ఇలా**

సాధారణ వ్యాధులకు ఓపీ సేవలు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం వరకు అందుతున్నాయి. ఆయా వ్యాధులను బట్టి అక్కడి వైద్యులు పరీక్షలు చేసి మందులు రాసి ఇస్తారు. అవసరమైతే ఆస్పత్రిలో చేర్చుకుంటారు. అత్యవసర విభాగమైన క్యాజువాలిటీలో సిబ్బంది 24 గంటలూ పని చేయాలి.

మూడు షిఫ్ట్‌లలో ఒక మెడికలాఫీసర్, వారికి సహాయకులుగా క్యాజువాలిటీ విధులు నిర్వర్తించాలి. అత్యవసర కేసులు అయిన గుండెపోటు, రోడ్డుప్రమాదం, అగ్నిప్రమాదం, ఇతర ప్రమాదాలు, ఊపిరితిత్తులు, మెదడు సమస్యలు, పక్షవాతం, ఇలా పలు అత్యవసర వైద్య సేవలకు సంబంధించి బాధితులు ఆసుపత్రికి రాగానే పరీక్షించి సంబంధిత డాక్టర్‌కు సమాచారం ఇవ్వాలి. వారు వచ్చి తగిన పరీక్షలు చేసి వైద్యం అందించి రోగి ప్రాణాలు కాపాడాల్సి ఉంది. కానీ ఇక్కడ ఆ పరిస్థితి కనిపించడం లేదు. ఒక రోగిని అర్ధగంటలో పరీక్షించి అవసరమైన వైద్య సహాయం చేయాల్సి ఉండగా ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వచ్చే వారిని బెడ్‌పై ఉంచి నాలుగు గంటలైనా పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి.

**ఒకరి పై ఒకరు చెప్పుకుంటూ**

నేను కాదంటే నేను కాదు అంటూ తప్పించుకుంటున్నారు. అందరూ కలిసి సమన్వయంతో అందించాల్సిన అత్యవసర వైద్యసేవలను గాలికొదిలేస్తున్నారు. దీంతో ప్రతి అరగంటకు ఒక రోగి అత్యవసర విభాగానికి వస్తుండగా, అక్కడ బెడ్‌లు ఖాళీ ఉండటం లేదు. దీంతో మిగతా వారు ప్రైవేటు ఆసుత్రులకు పరుగులు పెట్టాల్సి వస్తుంది. రొప్పుతూ క్యాజువాలిటీకి వచ్చే రోగులను అక్కడి సిబ్బంది భయపెట్టి బయటకు పంపుతున్నారనేది కొందరి వాదన. ముఖ్యంగా 108లో జీజీహెచ్‌కి వచ్చి స్ట్రెచర్‌పై పడుకోబెట్టగానే అంబులెన్స్ సిబ్బంది నుంచి నర్సులు, డాక్టర్లు, ఇతర సహాయకులు రోగి తరఫు బంధువులను ఆందోళనకు గురిచేసి బయటకు పంపడం నిరంతరం జరుగుతున్న ప్రక్రియ. ఇక్కడ సరైన వైద్యం అందదు, సౌకర్యాలు లేవని బయట ఆసుపత్రికి పొమ్మని సలహా ఇస్తున్నారు. అప్పటికీ రోగి బంధువులు వినకపోతే సిటీ స్కాన్, ఎంఆర్ఐ, ఎక్స్‌రే తదితర పరీక్షలకు తీసుకెళ్లే సమయంలో అటెండర్ స్థాయి సిబ్బంది సైతం ఇదే మాటలు చెప్పడంతో వారు వణికిపోతున్నారు. చివరకు ప్రైవేటుకే వెళ్తామని అనేలా రోగి బంధువులకు కౌన్సెలింగ్ ఇస్తున్నారు. వారే స్వయంగా అంబులెన్స్‌లకు ఫోన్ చేసి పిలిపించి, తమకు నిరంతర సంబంధాలు ఉండే ప్రైవేటు ఆసుపత్రికి పంపుతున్నారు. అక్కడి వారు వీరికి పెద్ద మొత్తంలో కమీషన్ ఇస్తున్నట్లు విమర్శలున్నాయి.

**పర్యవేక్షణ ఏదీ**

రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాల్సిన వైద్యాధికారులు తమ విధులను పక్కనపెట్టి అడ్మినిస్ట్రేషన్ బాధ్యతలకే పరిమితమైనట్లు సమాచారం. ప్రత్యేకించి సూపరింటెండెంట్, ఇతర వైద్యాధికారులు నిరంతరం వార్డుల్లో పర్యటించి రోగులతో మాట్లాడి అవసరమైన సేవలపై దఅష్టి సారించాల్సి ఉంది. అంతేకాకుండా డాక్టర్లకు తగు ఆదేశాలు జారీచేసి, ప్రతి రోగికి మెరుగైన వైద్యసేవలు లభించేలా చర్యలు తీసుకోవాలి. ఆసుపత్రిలో అవసరమైన మౌలిక వసతుల కల్పన, తాగునీరు, పారిశుధ్యం, ఇతర సౌకర్యాలకు ఇబ్బందికలగకుండా చూడాలి. అయితే ఒంగోలులోని జీజీహెచ్‌లోని వైద్యాధికారులు మాత్రం తమ చాంబర్ వదిలి బయటకు రాని పరిస్థితి. ప్రతిరోజూ సమీక్షలు, టెలీకాన్ఫరెన్స్‌లు, నివేదికలు తప్ప పేదల ఆరోగ్యంపై పెద్దగా దఅష్టి సారించడం లేదని కొందరు విమర్శిస్తున్నారు. దీంతో డాక్టర్లు, నర్సులు, క్షేత్రస్థాయి సిబ్బంది సైతం వాచ్చామా..పోయామా అన్నట్లు వ్యవహరిస్తున్నారు. మొత్తంగా ప్రభుత్వ ఆసుపత్రిలో పేదల ఆరోగ్యానికి భరోసా లభించడం లేదు. ఇప్పటికైనా జీజీహెచ్‌లో పేదలకు మెరుగైన వైద్య సేవలు లభించేలా జిల్లా ఉన్నతాధికారులు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు దఅష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.

# ట్రాన్స్‌ఫార్మర్ దొంగతనం కేసుల్లో ముద్దాయిలు అరెస్ట్

చెప్పిన విధంగా పొలాల్లోని ట్రాన్స్‌ఫార్మర్‌లు పగలగొట్టి అందులోని రాగి తీగను దొంగతనం చేసి, దానిని తీసుకెళ్ళి నాంచారయ్యకు ఇచ్చి తను ఇచ్చిన డబ్బుతో జల్సాలు చేస్తున్నారు. ఈ విధంగా ప్రకాశం జిల్లాలో దర్శి, తర్లుపాడు, ముండ్లమూరు, పెద్దారవీడు, కొనకనమెట్ల, తాళ్ళూరు బాపట్ల జిల్లాలో బల్లికురవ, అద్దంకి, కొరిసపాడు పోలీస్ స్టేషన్‌ల పరిధిలో మొత్తం 23 నేరాలు చేసి 72 ట్రాన్స్‌ఫార్మర్‌లు పగలగొట్టి సుమారు 588 కేజీల రాగి తీగను దొంగిలించారు. ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్, ఆదేశాల ప్రకారం దర్శి డిఎస్పీ లక్ష్మి



నారాయణ ఆధ్వర్యంలో దర్శి సీఐ వై రామారావు పర్యవేక్షణలో ముండ్లమూరు, దర్శి, తాళ్ళూరు ఎస్ఐలు ముద్దాయిల కదలికల పై నిఘా ఉంచి అన్ని కోణాలలో దర్యాప్తు చేసి, సాంకేతిక పరిజ్ఞానంతో ముద్దాయిలను గుర్తించి వారిని అరెస్టు చేసి వారి నుంచి రాగితీగతో పాటు వారు నేరాలకు ఉపయోగించిన ఆటోను స్వాధీనం చేసుకున్నారు. ట్రాన్స్ఫార్మర్‌ల దొంగల పై నిఘా ఉంచి వారి కదలికలను గమనించి ముద్దాయిలను చాకచక్యంగా పట్టుకుని వారి వద్ద నుండి 588 కేజీల రాగి తీగ స్వాధీనం చేసుకున్నందుకు దర్శి డిఎస్పీ లక్ష్మీ నారాయణ, దర్శి సీఐ వై రామారావు, ముండ్లమూరు ఎస్ఐ వై నాగరాజు, దర్శి ఎస్ఐ ఎం మురళి, తాళ్ళూరు ఎస్ఐ మల్లికార్జున, వారి సిబ్బందిని ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ప్రత్యేకంగా అభినందించారు.

# రీ సైక్లింగ్ ప్రాసెస్ విధానం పై ప్రజలకు అవగాహన కలిగించాలి

**జిల్లా కలెక్టర్ ఆనంద్**







(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఫిబ్రవరి 24)

యూజ్ అండ్ త్రో ప్లాస్టిక్‌కు స్వస్తి చెప్పి, రీ సైక్లింగ్ ప్రాసెస్ విధానం పై ప్రజలకు అవగాహన కలిగించాలని జిల్లా కలెక్టర్ ఒ. ఆనంద్ సంబంధిత అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో స్వచ్చాంధ్ర గురించి వివిధ శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛాంధ్ర కార్యక్రమం ప్రతి మూడో శనివారం ఒకరోజు నిర్వహించే కార్యక్రమం కాదని, నిరంతరం జరిగే ప్రక్రియ అని అన్నారు. శాఖాపరంగా ప్రతిరోజూ అనేక మంది ప్రజల్ని కలుస్తుంటారని, అటువంటి సందర్భాల్లో స్వచ్చాంధ్ర గురించి అవగాహన కలిగించాలన్నారు. ప్రతి నెలా ఓ ప్రత్యేకమైన థీమ్ తో జరిగే స్వచ్చాంధ్ర కార్యక్రమాల పై అందరినీ జాగృతం చేయాలన్నారు. యూజ్ అండ్ త్రో ప్లాస్టిక్ కు స్వస్తి చెప్పి, రీ సైక్లింగ్ ప్రాసెస్ విధానం పై ప్రజలను ప్రోత్సహించా లన్నారు. పునర్వినియోగపరచలేని వ్యర్థాలను వేరు చేసి, పునర్వినియోగానికి సిద్ధం చేసే ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. దీని ద్వారా సంపద ఉత్పత్తి జరుగుతుందన్నారు. అదేవిధంగా జిల్లాలోని పాఠశాలల్లో వ్యర్థాలను విభజించే ప్రక్రియపై అవగాహన తరగతులు నిర్వహించాలన్నారు . ఇందుకోసం ఐటీసీ వారి సహకారంతో పాఠశాలల్లో డెమో ఇప్పిస్తే పిల్లల మనసుల్లో నిలిచిపోతుందన్నారు. ఈ ప్రక్రియ జిల్లాలోని అన్ని ఉన్నత పాఠశాలలో జరిగే విధంగా జిల్లా విద్యాశాఖ అధికారి చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా ఇంజనీరింగ్ శాఖల్లో రీ సైక్లింగ్ తో చేసిన సెంట్రింగ్ మెటీరియల్ వాడే విధంగా కాంట్రాక్టర్లను ప్రోత్సహించాలన్నారు. అలాగే ప్లాస్టిక్ ఉత్పత్తుల వ్యర్థాలతో బీటీ రోడ్లను కనీసం 100 మీటర్లు వేసి, అక్కడ ప్రత్యేక డిస్ప్లే బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. అదేవిధంగా మిగిలిన అన్ని శాఖలు కూడా తమ తమ విధుల్లో భాగంగా గ్రామ సభలు నిర్వహించినప్పుడు లేదా పొలంబడి కార్యక్రమాలు చేపట్టినప్పుడు స్వచ్ఛ ఆంధ్ర గురించి ప్రత్యేకంగా చర్చించి ప్రజా బాహుళ్యంలోకి చొచ్చుకు పోయేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి శాఖ వినూత్నంగా ఆలోచించి వ్యర్థాల పునర్వినియోగానికి సిద్ధం చేసే ప్రణాళికలు రచించి, సంబంధిత నివేదికను ఆర్ డబ్ల్యూ ఎస్ సూపరింటెండెంట్ ఇంజనీర్ కు అందజేయాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కార్తీక్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ వెంకటరమణ డిపివో శ్రీధర్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రైవేటు ఏజెన్సీలకు మున్సిపల్ కార్మికులను అప్పచెప్పొద్దు

## సీఎం చంద్రబాబుకు పోస్ట్ కార్డు ఉత్తరాలు పంపిన పొదిలి మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు







(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 24)

ఆప్కాస్ రద్దు చేసి ప్రైవేటు ఏజెన్సీలకు మున్సిపల్ కార్మికులను అప్పచెప్పొద్దని సీఎం చంద్రబాబు నాయుడుకి పొదిలి మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు పోస్ట్ కార్డు ఉత్తరాల సీఎం ఆఫీస్‌నకు పంపించారు. ఈ పోస్ట్ కార్డు కార్యక్రమాన్ని ఉద్దేశించి... సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి యం రమేష్ మాట్లాడుతూ ఆప్కాస్ వల్ల గత నాలుగు సంవత్సరాలు మున్సిపల్ కార్మికులు ఊపిరి పీల్చుకున్నారని, దళారీలు లేరు. ప్రతి నెల మున్సిపల్ కార్మికులు జీతం ఒకటి రెండు తేదీలలో కార్మికుల అకౌంటులోకి వస్తుంది. జీతాలలో కోతలు లేవు, పిఎఫ్, ఈఎస్ఐ, కార్మికు వాటాలు, అకౌంటులో జమవుతున్నాయి. బెదిరింపులు లేవు, కాకపోతే పర్మినెంట్ కాలేదు. బిడ్డలకు ఉద్యోగాలు లేవు. ప్రైవేటు ఏజెన్సీలు వస్తే నిత్యం ప్రతి రోజు పోరాటాలు చేయాల్సి వస్తుందన్నారు. ప్రతి నెల జీతాలు సక్రమంగా ఇవ్వరు. ఈపీఎఫ్ వాటాలు సక్రమంగా చెల్లించరు. కానీ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు మేము అధికారంలోకి వస్తే మెరుగైన వేతనం ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులను ప్రైవేటు ఏజెన్సీల ద్వారా నరకంలోకి పంపటానికి సిద్ధమవుతున్నారన్నారు. అందుకని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచించి శాశ్వతమైన పనిలో ప్రైవేటు వ్యక్తులు ఉండకుండా పర్మినెంట్ చేయాలని, సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలన్నారు. ఎపి మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ పొదిలి నగర పంచాయితీ కార్యదర్శి బి కోటేశ్వరావు మాట్లాడుతూ గత 17 రోజులు సమ్మె కాల జీతాలు రాక, మున్సిపల్ కార్మికుల అనేక ఇబ్బందులు పడుతుంటే కార్మికుల పై ఈ పిడుగు లాంటి వార్తను జీర్ణించుకోలేకపోతున్నారని, పరిశుభ్రం, ప్రజారోగ్యాన్ని, పరిరక్షించడానికి మున్సిపల్ కార్మికులు కరోనా సమయంలో తమ ప్రాణాలు ఫణంగా పెట్టి విధులు నిర్వహించారన్నారు. మీరందరూ దేవుళ్ళగా మమ్మల్ని అందరినీ పోల్చారు. అధికార పార్టీ, ప్రతి నెల మూడో శనివారం స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర పేరుతో రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తుంది. స్వచ్ఛ్ ఆంధ్ర చేసే మున్సిపల్ కార్మికుల బ్రతుకునుమటుకు వీధిన పడేస్తుందన్నారు. కావున ప్రభుత్వం ఆలోచించి మున్సిపల్ కార్మికులను ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పగించటాన్ని మానుకోవాలని లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా మరో సమ్మె పోరాటానికి కార్మికులు సన్నద్ధమవుతారని ఆయన అన్నారు. పొదిలి నగర పంచాయితీ పారిశుధ్య కార్మికులు చిన్న బస్టాండ్ వద్ద గల మస్టర్ పాయింట్ నుండి పెద్ద బస్టాండ్ మీదుగా రథం రోడ్డులోని పోస్టాఫీసు వరకు ప్రదర్శన చేసారు. అనంతరం పోస్ట్ ఆఫీస్‌లో ఉత్తరాలు పంపించారు. ప్రభుత్వం ఆలోచించి మున్సిపల్ కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని, మున్సిపల్ కార్మికులందరూ కోరుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు డి సుబ్బయ్య, కెవి నరసింహం, వి నాగేశ్వరావు, పి నాగేంద్రం, బి కోటేశ్వరమ్మలు పాల్గొన్నారు.

# కూండ్ల వారి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో దారపనేని, నూతంగి





(షణ్ముఖ వెలుగు, పామూరు, ఫిబ్రవరి 24)

ప్రముఖ వ్యాపారవేత్త డైరీ వాల్స్ ఐస్ క్రీమ్స్ అధినేత కూండ్ల రామకృష్ణ, శ్యామల దంపతులు విజయవాడలోని ప్రగతి నగర్‌లో నూతన గృహప్రవేశంలోకి శుభారంభం చేశారు. ఈ సందర్భంగా కూండ్ల రామకృష్ణ, శ్యామల దంపతులు, కుమారుడు కూండ్ల రవీంద్రబాబు, ధనలక్ష్మి దంపతులు సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని కూండ్ల వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నూతంగి వెంకటనారాయణ, నరసింహారావు, సూర్యనారాయణ, లక్ష్మీనారాయణ, దారపనేని కృష్ణ, విజయవాడ 42వ డివిజన్ టిడిపి అధ్యక్షులు పొనుగుబాటి వెంకటసుబ్బయ్య, మేడసాని వెంకటేశ్వర్లు, కోయ మహేంద్ర, పోకా గోపాల్, పోక వారి బంధుమిత్రులు, కల్లూరి వారి బంధుమిత్రులు, కూండ్ల వారి బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు భారీ సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# అధునాతన వైద్య సాంకేతిక పరిజ్ఞానాన్ని నేర్చుకోవాలి

**అప్పుడే అత్యవసర పరిస్థితుల్లో రోగిని కాపాడే సామర్థ్యం వస్తోంది**

**వైద్యులు, సిబ్బందికి సూచించిన**

**జిజిహెచ్ సూపరింటిండెంట్ డాక్టర్ టి జమున**



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 24)

అధునాతన వైద్య పరికరాలు వాటిని ఉపయోగించే సాంకేతిక పరిజ్ఞానాన్ని వైద్యులు, సిబ్బంది తప్పనిసరిగా నేర్చుకోవాలని, అప్పుడే అత్యవసర పరిస్థితుల్లో రోగిని కాపాడే సామర్థ్యం వస్తుంది అని జిజిహెచ్ సూపరింటిండెంట్ డాక్టర్ టి.జమున పేర్కొన్నారు. జి జి హెచ్‌లో సైరిక్స్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎమర్జెన్సీ ఎక్విప్మెంట్ మేనేజ్‌మెంట్‌పై వైద్య సిబ్బందికి నిర్వహించిన వర్క్ షాప్‌ను ఆమె ప్రారంభించారు. పరికరాల పని తీరును తెలుసుకుని, వాటి నిర్వహణ ఎంతో ముఖ్యమని నర్సింగ్ సిబ్బందికి ఉద్భోదించారు. డివిజన్ మేనేజర్ హేమంత్ కుమార్ మాట్లాడుతూ పరికరాలు అందుబాటులో వుంచటం మాత్రమే కాకుండా పీరియాడికల్‌గా సిబ్బందికి శిక్షణ ఇస్తామని అప్డేట్స్ అవ్వాల్సిన అవసరం గుర్తించి మా సంస్థ ద్వారా అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. అనంతరం సైరిక్స్ సిబ్బంది వెంటిలేటర్, డిఫాబ్యులేటర్ పని తీరు సాంకేతిక సమస్యలను అధిగమించడం లాంటి అంశాలపై అవగాహన కల్పించారు. సిబ్బంది అనుమానాలను నివృత్తి చేశారు. జిజిహెచ్ విభాగ ఇంజనీర్స్ సురేష్, జిల్లా ఇంచార్జ్ సురేష్ బాబు, జాషువ రిసోర్స్ పర్సన్స్‌గా వ్యహరించారు. బయోమెడికల్ టెక్నీషియన్ శరత్, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

# సంధాని అకాలమరణం బాధాకరం మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఫిబ్రవరి 24)

కనిగిరి పట్టణానికి చెందిన షేక్ సందాని అకాల మరణం బాధాకరమని కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు అన్నారు. సందాని సోమవారం గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కదిరి బాబురావు వారి కుటుంబ సభ్యులతో ఫోన్లో మాట్లాడి సంతాపం తెలియజేశారు. ఎక్కడా కనిపించిన బాబన్న అంటూ నవ్వుతూ ఆప్యాయంగా మాట్లాడేవాడిని గుర్తు చేసుకున్నారు. టీడీపీలో తన వెన్నంటే ఉండి తన విజయానికి కృషి చేసారని అన్నారు. సంధాని కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించి,ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

# యర్రగొండపాలెం నూతన ఇన్‌ఛార్జి తహసీల్దార్‌గా శైలేంద్ర కుమార్



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, ఫిబ్రవరి 24)

యర్రగొండపాలెం మండల ఇన్‌ఛార్జి తహసిల్దార్‌గా పి శైలేంద్ర కుమార్ సోమవారం రాత్రి బాధ్యతలు స్వీకరించారు. ఇన్చార్జి తహసిల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన శైలేంద్ర కుమార్ మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తాను ఇన్చార్జిగా బాధ్యతలు స్వీకరించినట్లు తెలిపారు. ప్రజలకు, రైతులకు, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా రెవెన్యూ సిబ్బందిని అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుని కృషి చేస్తానన్నారు. ప్రజలు కూడా సహకరించాలని ఆయన కోరారు.

## డ్రోన్ల పర్యవేక్షణలో మహా శివరాత్రి - సిఐ అస్సాన్



(షణ్ముఖ వెలుగు, త్రిపురాంతకం, ఫిబ్రవరి 24)

డ్రోన్ కెమెరాల పర్యవేక్షణలో మహా శివరాత్రి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు త్రిపురాంతకం సిఐ అస్సాన్ తెలిపారు. మండల కేంద్రంలోని పోలీస్ సర్కిల్ కార్యాలయంలో ఎస్ఐ బసవరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. శివరాత్రి మహోత్సవాన్ని పురస్కరించుకొని ట్రాఫిక్ నియంత్రించేందుకు ప్రత్యేక భారీకెడ్‌లను ఏర్పాటు చేశామన్నారు. ఈ కారణంగా భారీ వాహనాలను అనుమతించడం లేదన్నారు. సోమవారం రాత్రి నుండి భారీ వాహనాల రాకపోకలను నిలిపివేస్తున్నామని చెప్పారు. ఆలయానికి వచ్చే వాహనాలను నిలిపేందుకు ప్రత్యేక స్థలాలను కేటాయించడం జరిగిందన్నారు. వాహనాలకు ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలాల్లో మాత్రమే భక్తులు వాహనాలను నిలపాలన్నారు. 200 మంది పోలీసులతో భారీ భద్రత ఏర్పాట్లు నిర్వహిస్తున్నామన్నారు. వృద్ధులు, వికలాంగులకు ఉచిత ప్రయివేటు బస్సులు ఏర్పాటు చేశామన్నారు. ఆలయ సమీపానికి చేరే విధంగా అన్ని పత్రాలు వున్న వాహనాలను మాత్రమే అనుమతించడం జరుగుతుందన్నారు. వాహనాలను అనుమతించు పాస్ ఉంటేనే లోపలికి అనుమతిస్తామన్నారు. జనసంచారం వున్న ప్రదేశాలలో డ్రోన్ కెమెరాలు ఉంటాయని , నేరస్థుల కదలికలు ఎప్పటికి అప్పుడు గమనిస్తూ ఉంటమన్నారు. దేవాలయం మీదుగా యర్రగొండపాలెం వెళ్లే, వచ్చే వాహనాలను శివరాత్రి తిరుణాల అయిపోయే వరకు విశ్వనాధపురం, మిట్టపాలెం మీదుగా తరలించడం జరుగుతున్నారు.ప్రశాంత వాతావరణంలో ప్రజలకు దేవుని దర్శనం జరిగేలా పోలీసులు ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు.

## మురుగునీరు తొలగింపు పనులు పూర్తిచేయాలి

### కమీషనర్ కె వెంకటేశ్వరావు







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 24)

రాజీవ్ నగర్ ఎక్సటెన్షన్ ప్రాంతంలో కమీషనర్ కె వెంకటేశ్వరావు ఐడీఎస్ఎంటీ లే ఔట్ నందు జరుగుతున్న మురుగు నీరు తొలగింపు పనులను నగర పాలక సంస్థ డీఈ, ఏఈ టౌన్ ప్లానింగ్ సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ పనులను వీలైనంత త్వరగా పూర్తిచేయవలసిందిగా కమీషనర్ ఆదేశాలు ఇచ్చారు. రాజీవ్ నగర్ ఆ ప్రాంతాల్లో జరుగుతున్న అపార్ట్మెంట్ ప్లాన్‌ని మరొకసారి పరిశీలించి అందరూ ప్లాన్ ప్రకారం సెట్ బాక్స్ వదిలి నిర్మాణాలు జరుపుతున్నారో లేదో పరిశీలించాలని, పట్టణ ప్రణాళిక సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. రాజీవ్ నగర్ ఎక్స్టెన్షన్లో గల కాలువని పరిశీలించి దానిని వెంటనే శుభ్రం చేసి కల్వర్ట్ పైపులను మార్చాలని శానిటరీ సిబ్బంది, ఇంజనీరింగ్ సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. మంగమూరు రోడ్డులో నిర్మాణం చేపడుతున్న కల్వర్ట్ పనులను పర్యవేక్షించారు.

## శ్రీ పోలేరమ్మ తల్లి అమ్మవారి వేలం పాటల ఆదాయం రూ.22,42,000



(షణ్ముఖ వెలుగు, జరుగుమల్లి (కామేపల్లి), ఫిబ్రవరి 24)

జరుగుమల్లి మండలం కామేపల్లి గ్రామంలో ఉన్న పోలేరమ్మ తల్లి అమ్మవారి ఆలయంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి వై.బైరాగి చౌదరి ఆధ్వర్యంలో కందుకూరు 2 గ్రూపు దేవస్థానముల



కార్యనిర్వాహణాధికారి బివి ఎల్ రవీంద్రనాథ్ పర్యవేక్షణలో 2025-26 సంవత్సరమునకు సంబంధించి వేలంపాటలు నిర్వహించారు. వేలంపాటల ఆదాయం మొత్తం రూ.22,42,000లు వచ్చాయని ఆలయ ఈవో పోయి వై బైరాగి చౌదరి తెలిపారు. గత ఏడాదితో పోల్చుకుంటే రూ.1,67,000లు అదనంగా వచ్చాయని ఈవో తెలిపారు.

# చింతగుంట్ల జీవన్ హత్య కేసులో భార్య జ్యోతికి ప్రభుత్వ ఉద్యోగం

**రూ.8.25 లక్షల రిలీఫ్ ఉత్తర్వులు**
**దళిత నేత నీలం సమక్షంలో అందజేసిన జిల్లా కలెక్టర్**
**అధికారంతో అగ్రకులాలు హత్య కేసు మాఫీ చేయించినా, ఐదేళ్లు న్యాయ పోరాటం చేసి దళిత కుటుంబానికి న్యాయం చేసిన నీలం**



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 24)

ఐదేళ్ల క్రితం సంచలనం సృష్టించిన పేర్లమెట్ట దళితుడు చింతగుంట్ల జీవన్ హత్య కేసులో భార్య జ్యోతికి దళిత నేత నీలం సమక్షంలో ప్రకాశం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా జీవన్ భార్య జ్యోతికి జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం, 8.25 లక్షల రిలీఫ్ , కేంద్ర ప్రభుత్వ డిఏతో కలిపిన ఎస్సీ, ఎస్టీ మంత్లీ పెన్షన్ ఉత్తర్వులు అందజేశారు. 2020 ఫిబ్రవరి 24 తేదీన చింతగుంట్ల జీవన్ భార్య జ్యోతి తన భర్త కనిపించడం లేదని ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఆ ఘటనను క్రైమ్ నెంబర్ 33/2020 మ్యాన్ మిస్సింగ్ కేసుగా ఒంగోలు తాలూకా పోలీస్ వారు కేసు నమోదు చేశారు. కానీ అప్పటికే అప్పటి ఒంగోలు తాలూకా సిఐ లక్ష్మణ్‌కు ఎస్సీ మాల కులస్తుడైన చింతగుంట్ల జీవన్ హత్య జరిగిన విషయం తెలుసు. జీవంతో పాటు ఉన్న ఫోన్ పేర్లమెట్ట ఇండస్ట్రియల్ లొకేషన్ చూపిస్తుంది. కానీ గిద్దలూరు నుంచి భార్య జ్యోతి బంధువులు వచ్చి ఫిర్యాదు చేస్తే శవం ఉన్న లొకేషన్ వద్దకు పోలీసులు వెళ్లలేదు. 24వ తేదీ రాత్రి జీవన్ శవాన్ని తీసుకువచ్చి అగ్రకుల రెడ్డి హంతకులు మరల శవాన్ని జీవన్ ఇంటి పక్కన ఉన్న చర్చి సందులో వేశారు. జీవన్ తన ఇంటి సమీపంలోనే రెడ్డి కులానికి చెందిన ఒక యువతీతో సన్నిహితంగా ఉంటున్నాడనేది చుట్టుపక్కల రెడ్డి కులస్తుల ఆగ్రహానికి కక్షకి కిరాతక హత్యకు కారణమైంది. తనతో ఫోన్లో మాట్లాడుతుండగానే జీవన్‌ను ఎవరో దాడి చేశారని ఆ రెడ్డి కులానికి చెందిన యువతి కూడా పోలీసులకు స్టేట్మెంట్ ఇచ్చింది. అప్పటి ఎస్పీ మల్లికా గార్గ్ ఆదేశాల మేరకు దళితుల కన్నీళ్లు తుడవడం కోసం జగన్ పాలనలో జీవన్ హత్యను మాఫీ చేయటానికి అనేక కుట్రలు చేశారు. జీవన్‌ను చంపింది అగ్రకులాలని తెలిసినప్పటికీ జీవన్ ఇంటి చుట్టుప్రక్కల దళితులను తీసుకు వచ్చి పోలీసులు ఖాకి వైఎస్ఆర్ మార్క్ ఇంటరాగేషన్ చేసిందన్నారు. హతుడి మొఖం ఆనవాళ్లు లేకుండా చేయటానికి పాల కేంద్రంలోని యాసిడ్ జీవన్ ముఖంపై పోస్తే దళిత నేత నీలం ప్రశ్నిస్తే జీవన్ ముఖాన్ని నక్కలు పీక్కున్నాయన్నారు. పోస్టుమార్టం చేసిన ప్రభుత్వ డాక్టర్లను కూడా వైసీపీ పోలీసు అధికారులు ప్రమాదవశాత్తు మరణంగా రిపోర్టు ఇవ్వాలని బెదిరించారన్నారు. అయిన ప్వటికీ తాము అప్పటి రిమ్స్ ఫోర్ అండ్ సిక్ హెడ్ ఆఫ్ డిపార్ట్మెంట్‌తో మాట్లాడి జీవన్‌ది హత్య అనేనని రిపోర్టు పోలీసు అధికారులు పంపించగలిగామన్నారు. అప్పటి ఎస్పీ కర్ణాటకకు చెందిన ఐపిఎస్ ట్రైనింగ్ అధికారి జగదీష్‌ను ఈ కేసు ప్రత్యేక అధికారిగా నియమించారన్నారు. ఈ ఐపిఎస్ అధికారి కూడా ఈ కేసులో రెడ్డి హంతకు ముఠాను హైదరాబాదు నుంచి స్థానిక కిరాయి హంతకులను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి విచారణ ప్రారంభించారు. అప్పటి జిల్లాలో చక్రం తిప్పుతున్న జగన్ సమీప బంధువు బాలినేని శ్రీనివాసరెడ్డి తన అధికార బలంతో తాలూకా సిఐ లక్ష్మణ్ ద్వారా ట్రైనింగ్ ఐపిఎస్ అధికారి జగదీష్ కూడా సైలెంట్ చేశారన్నారు. చాన్నాళ్లు జీవన్ హత్య కేసులో పోలీసులు ఎండమావి విచారణ చేశారన్నారు. ఈ క్రమంలో అప్పటి జిల్లా కలెక్టర్‌కు ఎస్సీ,ఎస్టీ హత్య కేసుల్లో పోలీసులు అన్ డిటెక్టా నిర్ధారిస్తే చట్ట ప్రకారం బాధిత కుటుంబానికి రిలీఫ్, ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని తాము అర్జీ ఇచ్చామన్నారు. తమ ఆందోళనతో అప్పటి ఎస్పీ ఈ కేసును సిసిఎస్ పోలీస్ స్టేషన్ వారికి బదిలీ చేసి చేతులు దులుపుకున్నారన్నారు. అధికార పార్టీకి చెందిన రెడ్డి హంతకులను పిలిపించడానికి కూడా సిసిఎస్ పోలీసు వారు చొరవ చూపలేదన్నారు. ఈ క్రమంలో అప్పటి జిల్లా ఎస్పీ మల్లికా గార్గ్ ను తాము కలిసి జీవన్ హత్య కేసులో అంతకులు అధికార వైసీపీకి చెందిన వారు కాబట్టి మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి హంతకులకు గొడుగు పడుతున్నారు. కాబట్టి ఈ కేసులో పోలీసులు అంతకులను ఎప్పటికీ అరెస్టు చేయలేరని చెప్పామన్నారు. ఈ కేసును అన్ డిటెక్టెడ్గా రిఫర్ చేయమని ఎస్పీకి విజ్ఞప్తి చేశామన్నారు. కానీ జిల్లా ఎస్పీ కాలయాపన చేసి మూడు సంవత్సర తర్వాత 2023 ఫిబ్రవరి 14వ తేదీన ఈ కేసులో హంతకులకు సంబంధించి ఎటువంటి ఆధారాలు దొరకలేదని అందువలన ఈ కేసును అన్ డిటెక్టెడ్ చేస్తూ ఈ కేసుకు ఎస్సీ ఎస్టీ యాక్ట్ వర్తించదని రిపోర్ట్ ఇచ్చారు. ఎస్పీ రిపోర్టు మేరకు కలెక్టర్ తమకు ఎస్సీ ఎస్టీ యాక్ట్ బెన్ఫిట్స్ ఇవ్వలేమని ఎండార్స్మెంట్ ఇచ్చారన్నారు. మరల తాము జిల్లా కలెక్టర్‌ను కలిసి సంబంధిత ఎస్సీ, ఎస్టీ యాక్ట్ జీవో కాపీని చూయించి పోలీసు అధికారులు ఎస్సీ ,ఎస్టీ యాక్ట్ వేయకపోయినా జిల్లా కలెక్టర్‌గా సంబంధిత జీవోను ఇంప్లిమెంట్ చేసి బాధిత కుటుంబానికి రిలీప్ ఇవ్వాలని కోరామన్నారు. జిల్లా కలెక్టర్ జీవన్ భార్య జ్యోతి కి రిలీఫ్ మంజూరు చేశారన్నారు. కానీ వెంటనే జీవన్ భార్య జ్యోతికి రిలీఫ్ రావడం ఇష్టం లేని అగ్రవర్ణాల హంతక ముఠా జీవన్ తల్లి లుదియమ్మ జీవన్ భార్యకు రిలీఫ్ ఇవ్వద్దని సి బి సి ఐ డి విచారణ జరిపించాలని హైకోర్టులో రిట్ పిటిషన్ వేయించారన్నారు. దీంతో జ్యోతికి మంజూరైన రిలీఫ్ ఆగిపోయిందన్నారు. తాము మరల జిల్లా కలెక్టర్‌కు, హైకోర్టు రిట్ పిటిషన్ ను జీవన్ తల్లి "ప్రేయర్" ను వివరించి మరల ఒంగోలు ఆర్డీవో చేత విచారణ జరిపించి , తల్లి వాదనలు పరిగణలోకి తీసుకొని రిపోర్టు కలెక్టర్‌కి పంపించడం జరిగింది. ఎట్టకేలకు అగ్రకుల అధికార పార్టీ కులస్తులు దళితుడిని దారుణంగా హత్య చేసి కేసు మాఫీ చేసిన బాధిత కుటుంబానికి పునరావాసం కల్పించకుండా అడుగడుగునా అడ్డుపడిన చివరాఖరికి హైకోర్టును ఆశ్రయించిన ఐదేళ్ల నీలం న్యాయపోరాటంతో సోమవారం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సార్య జీవన్ భార్య జ్యోతికి జూనియర్ అసిస్టెంట్‌గా ప్రభుత్వ ఉద్యోగం 8.25 లక్షల రిలీఫ్ ,ఎస్సీ, ఎస్టీ మంత్లీ పెన్షన్ మంజూరు చేస్తే ఉత్తర్వు కాఫీ అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ రోనంకి గోపాలకృష్ణ, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య, గిరిజన ఐక్యవేదిక అధ్యక్షులు గంటా సుబ్బారావు, కార్యదర్శి కాకుమాను రవి, దళిత సభ జిల్లా కన్వీనర్ కసుకుర్తి ఆమెన్ రాజు, జ్యోతి బంధువులు ఉన్నారు.

## కరేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అన్ని రంగాల్లో ముందుండాలి

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఫిబ్రవరి 24)

నెల్లూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వారు జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వారి వారి పనితీరును బట్టి గ్రేడులు ప్రకటించడం జరిగింది. దీనిలో ఉలవపాడు మండలంలోని కరేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి జిల్లాలో మొదటి స్థానం అన్ని విభాగాలు ఓపి,ఐపి,డెలివరీ ,ల్యాబ్ టెస్టులు, ఇలా సిబ్బంది అందరూ కష్టపడి పనిచేసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మొదటి స్థానం తీసుకొని రావడంలో వైద్యాధికారులు, సిబ్బంది అందరూ కూడా వారి వారి నిర్దేశించిన కార్యక్రమాలు సంపూర్ణంగా చేసినందుకు కరేడు వైద్యాధికారి డాక్టర్ కె. శ్రీనివాస్ రావుకు అలాగే డాక్టర్ టి రమ్య జ్యోతికి , సిబ్బంది అందరికీ అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా కరేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అన్ని రంగాల్లో ముందు ఉండాలని ఆకాంక్షించారు. కరేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఓపి పెరగడానికి కరేడు గ్రామ ప్రజల సహకారాన్ని కూడా అభినందించడం జరిగింది. సిబ్బంది అందరూ కూడా ఇదే రకంగా కరేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేసే సిబ్బంది అందరూ వారికి ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మొదటి స్థానం లోనే ఉంచాలని వైద్యాధికారి సూచించారు.



## అర్జీలను నిర్థిష్ట గడువులోగా పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ ఆనంద్

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఫిబ్రవరి 24)

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చే అర్జీలను నిర్దిష్ట గడువులోగా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులకు సూచించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో కలెక్టర్ ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్ ఆనంద్ తో పాటు జాయింట్ కలెక్టర్ కార్తీక్, జడ్పీ సిఇవో విద్యారమ, డ్వామా పీడీ గంగాభవాని, డిపిఒ శ్రీధర్ రెడ్డి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను నిర్దిష్ట గడువులోగా పరిశీలించి పరిష్కరించేందుకు ఆయా శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా అర్జీల పరిష్కారంలో అలసత్వానికి తావులేకుండా,సమస్యలకు నాణ్యమైన పరిష్కారం చూపి రీ ఓపెన్ కాకుండా పరిష్కరించాలన్నారు. వచ్చిన అర్జీలలో రెవెన్యూ పరమైన అంశాలు అర్జీలు ఎక్కువగా ఉంటున్నాయని, వాటిని పరిష్కరించే దిశగా అధికారులు వ్యక్తిగత శ్రద్ధ పెట్టాలన్నారు. పిజిఆర్ఎస్ అర్జీలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టినందున అధికారులు సత్వర పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ప్రజాసమస్యల పరిష్కార వేదికకు మొత్తం 295 అర్జీలు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి అర్జీలను ప్రజలు అందజేశారు. వీటిలో ఎక్కువగా రెవెన్యూ శాఖకు సంబంధించి 150, మున్సిపల్‌శాఖకు సంబంధించి 26, సర్వే 21, పంచాయతీరాజ్‌శాఖ 25 కాగా మిగిలినవి ఇతర విభాగాలకు సంబంధించిన అర్జీలు ఉన్నాయి. కోవూరు షుగర్ ఫ్యాక్టరీ కార్మికులకు బకాయిలు చెల్లించాలన్నారు. జిల్లాలోని కోవూరు కోపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలో 2013 సంవత్సరం నుంచి 2022 ఏప్రిల్ వరకు ప్రభుత్వం నిర్ణయించిన కటాఫ్ డేట్ వరకు కార్మికులకు రావాల్సిన బెనిఫిట్స్, చనిపోయిన కార్మికులకు ఇవ్వాల్సిన అలవెన్సును చెల్లించాలని , కార్మికులు జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా మూతపడిన 6 షుగర్ ఫ్యాక్టరీల్లో బకాయిలు చెల్లించాలని కేవలం కోవూరు షుగర్ ఫ్యాక్టరీ కార్మికులకు మాత్రమే ఫ్యాక్టరీ కార్మికులకు మాత్రమే బకాయిలు ఇవ్వాల్సి ఉందని, తమకు రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించేందుకు చర్యలు చేపట్టాలని వారి కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు.

**భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధిని పునః ప్రారంభించాలి**

గత ఐదేళ్లుగా చట్టబద్ధమైన భవన కార్మిక సంక్షేమ నిధి క్లెయిములు పెండింగ్‌లో ఉన్నాయని, నీతో భవన నిర్మాణ కార్మికులు అనారోగ్యము, అంగవైకల్యము, మరణములకు సంబంధించిన సంక్షేమ నిధి డబ్బులు అందక చాలా ఇబ్బందులు పడుతున్నామని, నెల్లూరు జిల్లాలో ఐదు కోట్ల మేర క్లెయిములు చెల్లించాల్సి వుందని, వెంటనే కార్మికుల సంక్షేమ నిధిని పునరుద్ధరించి తమవు ఆదు కోవాలని కార్మికులు కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఎస్ టి.వర్గీకరణ, ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కె. పి.పెంచలయ్య వినతి పత్రం అందజేశారు. పరమేశ్వరీ నగట్లోదేవస్తానం కు చెందిన కాళీ భూమిలో దోమలు వ్యాపించకుండా మెరక చేయించాలన్నారు. ఇవేగాక రెవిన్యూ,సర్వే, బి.సి.సంక్షేమం,ఇరిగేషన్ ,విద్య,వైద్యానికి సంబంధించిన అనేక అర్జీలు ప్రజలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# డిగ్రీ పరీక్షా ఫలితాలలో శ్రీ హర్షిణి విద్యార్థుల ప్రభంజనం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 24)




ఆంధ్రకేసరి యూనివర్సిటీ పరిధిలో జరిగిన మూడవ సెమిస్టర్ పరీక్ష ఫలితాలు శనివారం విడుదలయ్యాయి. అందులో శ్రీ హర్షిణి డిగ్రీ విద్యార్థులు యూనివర్సిటీ మొదటి ర్యాంకు సాధించి విజయ ఢంకా మోగించారు. బిఎస్సి కంప్యూటర్స్ విభాగంలో ఎస్ ధర్మ పావని 9.46 గ్రేట్ పాయింట్లతో మొదటి స్థానం సాధించారు. ఆర్ వైష్ణవి 9.20 పాయింట్లతో రెండవ స్థానం, వై హరిప్రియ 9.13 పాయింట్లతో మూడవ స్థానం సాధించారు. బిసిఏ విభాగంలో కే మేఘన 9.22 గ్రేట్ పాయింట్లతో మొదటి స్థానం, ఎస్కే సోఫియా 9.13 పాయింట్లతో రెండవ స్థానం మరియు కే గోవిందమ్మ తొమ్మిది పాయింట్లతో మూడో స్థానం సాధించారు. బీకాం కంప్యూటర్స్ విభాగంలో ఏ.కార్తీక్ 8.8 2 గ్రేట్ పాయింట్లతో మొదటి స్థానం, డి భువనేశ్వరి 8.63 పాయింట్లతో రెండవ స్థానం, రత్నకుమారి 8.4 3 పాయింట్లతో మూడవ స్థానం సాధించారు. బీఎస్సీ ఆక్వా కల్చర్ విభాగంలో పి నవీన్ కుమార్ 8.75 పాయింట్లతో మొదటి స్థానం, డి సరస్వతి 8.12 పాయింట్లు రెండవ స్థానం, భాగ్యరాజు 7.95 పాయింట్లతో మూడో స్థానం సాధించారు. బీఎస్సీ ఫిజిక్స్ విభాగంలో ఈ హైమావతి 8.45 పాయింట్లతో మొదటి స్థానం సాధించారు. బీఎస్సీ కెమిస్ట్రీ విభాగంలో ఎస్కే నాగిని 7.97 పాయింట్లతో మొదటి స్థానం, ఏ ప్రవళిక 7.54 పాయింట్లతో రెండవ స్థానం, పి వెంకట యశ్వంత్ రెడ్డి 7.46 గ్రేడ్ పాయింట్లతో మూడవ స్థానం సాధించారు. బిబిఏ విభాగంలో జి.రోహిణి 8.5 గ్రేడ్ పాయింట్లతో మొదటి స్థానం, ఎం.లహరి 8.48 పాయింట్లతో రెండవ స్థానం, డి.సిద్ధార్థ 8.18 పాయింట్లతో మూడో స్థానం సాధించారు. బీఎస్సీ జువాలజీ విభాగంలో ఎన్ రాయ 8.7.లతో మొదటి స్థానం, ఎస్కే జరిష్మా బేగం 8.5 పాయింట్లతో రెండవ స్థానం, సిహెచ్ లక్ష్మీ రూప 8.33 పాయింట్లతో మూడవ స్థానం సాధించారు. బీఎస్సీ మ్యాథమెటిక్స్ విభాగంలో ఎం పార్వతి 8.83 పాయింట్లతో మొదటి స్థానం, జి.వెలుగొండమ్మ 8.24 పాయింట్లతో రెండవ స్థానం, ఈ ప్రవీణ్ కుమార్ 8.16 గ్రేడ్ పాయింట్లలో మూడవ స్థానం సాధించారు. బీఎస్సీ బోటనీ విభాగంలో ఈ జాహ్నవి 7.76 గ్రేడ్ పాయింట్లతో మొదటి స్థానం, బి.నాగలక్ష్మి 7.75 పాయింట్లతో రెండవ స్థానం, బి.వర్షిని 7.7.లతో మూడవ స్థానం సాధించారు. బిఏ విభాగంలో కె.తేజశ్రీ 8.15 పాయింట్లతో మొదటి స్థానం, టి.మల్లికార్జున్ 7.65 పాయింట్లు రెండవ స్థానం, ఎస్ వసంత్ కృష్ణ 7.57.లతో మూడవ స్థానం సాధించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కళాశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో కళాశాల చైర్మన్ గోరంట్ల రవికుమార్ , సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ గోరంట్ల కవిత , ప్రిన్సిపల్ దాది ఆంజనేయులు, పీజీ కోఆర్డినేటర్ శ్రీనివాస రెడ్డి , ఏవో యాంకర్ శ్రీనివాసరావు, గిరీష్, ప్రతాప్, శంకర్ ,ఇతర అధ్యాపక , అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని విద్యార్థినీ, విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

# డివిజనల్ కోపరేటివ్ ఆఫీసర్ రాజశేఖర్, జిల్లా సహకార అధికారి శ్రీనివాసరెడ్డిలపై చర్యలు తీసుకోవాలి

## డీఆర్వోకు వినతిపత్రం అందజేసిన టిడిపి నాయకులు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 24)**

గ్రీవెన్స్‌లో డిఆర్ఓ ఓబులేసుకి టిడిపి నాయకులు నగర పార్టీ అధ్యక్షులు కొరారి నాగేశ్వరరావు, 21వ డివిజన్ అధ్యక్షులు గొల్లపూడి బాబురావు, కోటపాటి కాశీ రావులు వినతి పత్రం అందజేశారు. నాయకులు మాట్లాడుతూ వేలాది పొగాకు రైతుల ,అభ్యుదయవాదుల పోరాటాలు, బలిదానాల ఫలితంగా అప్పటి ముఖ్యమంత్రి, స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆదేశాలతో, ఉన్నత ఆశయంతో 1984 సంవత్సరములో ఒంగోలు కేంద్రముగా ఆంధ్రప్రదేశ్ పొగాకు ఉత్పత్తిదారుల సహకార సమాఖ్య లిమిటెడ్ ఏర్పాటు చేయబడినది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొత్తం అధికార పరిధిగా ఉండి, 6(ఆరు) ఉమ్మడి జిల్లాలలో సభ్యులు ఉన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో సుమారు



11,000 మంది కూటమి పార్టీల, అత్యధికంగా తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులుగా ఉన్న సభ్యులను కుట్రపూరితంగా నిర్దాక్షిణ్యంగా తొలగించారన్నారు. అప్పటి పాలకవర్గం గడువు తేదీ 12-02-2025తో ముగిసిన అనంతరం పర్సన్ ఇన్‌చార్జ్‌ని గాని లేదా పర్సన్ ఇన్‌చార్జ్ కమిటీని గాని నియమించవలసియున్నది. ప్రభుత్వము 1984 సం. లో జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారము సమాఖ్య మేనేజింగ్ డైరెక్టర్ గా డెప్యూటీ రిజిస్ట్రార్ కేడర్‌కు తక్కువ కాని అధికారిని నియమించాలని నిబంధన కలదు. కనుక పర్సన్ ఇన్‌చార్జ్‌గా డెప్యూటీ రిజిస్ట్రార్ కేడర్ లేదా అంతకు ఎక్కువ స్థాయి అధికారిని నియమించాల్సి ఉండగా, దానికి విరుద్ధముగా డివిజనల్ కోపరేటివ్ ఆఫీసర్ అయిన పోలిశెట్టి రాజశేఖర్ జిల్లా సహకార ఆడిట్ అధికారి వారి కార్యాలయములో అసిస్టెంట్ రిజిస్ట్రార్‌గా ఉన్న దిగువ కేడర్ అధికారి అయిన సూది శ్రీనివాస రావుని అక్రమముగా పర్సన్ ఇన్ చార్జ్ గా నియమించుట జరిగింది. డివిజనల్ కోపరేటివ్ ఆఫీసర్ అధికార పరిధిలో లేని జిల్లా సహకార ఆడిట్ అధికారి వారి కార్యాలయములోని అసిస్టెంట్ రిజిస్ట్రార్‌ను పర్సన్ ఇన్‌చార్జ్‌గా నియమించు అధికారం డివిజనల్ కోపరేటివ్ ఆఫీసర్‌కి లేదు. తన అధికార పరిధిలో లేని వ్యక్తి నియామకం చెల్లుబాటు కాదు. చెల్లుబాటు కాని సదరు నియామకపు ఉత్తర్వులు విషయం జిల్లా సహకార అధికారి బి. శ్రీనివాసరెడ్డికి తెలిసినప్పటికీ వారు ఏవిధమైన చర్య తీసుకొనకపోవడం నిభంధనలకు వ్యతిరేకము. ఈవిధమైన ఉత్తర్వులతో సమాఖ్యను, సమాజాన్ని, ప్రభుత్వాన్ని మోసగించుట తీవ్రమైన తప్పిదం. గతంలో పర్సన్ ఇన్‌ఛార్జ్ ఛైర్మన్ గా డెప్యూటీ రిజిస్ట్రార్ కేడర్ నుండి జిల్లా కలెక్టర్ వరకు నియమించబడ్డారు. అసిస్టెంట్ రిజిస్ట్రార్ కేడర్ అధికారి ఎన్నడూ నియమించబడలేదు. ఆంధ్రప్రదేశ్ పొగాకు ఉత్పత్తిదారుల సహకార సమాఖ్య లిమిటెడ్‌కు ప్రస్తుత పర్సన్ ఇన్‌చార్జ్ నియామకం విషయంలో డివిజనల్ కోపరేటివ్ ఆఫీసర్ పోలిశెట్టి రాజశేఖర్‌పైన ,జిల్లా సహకార అధికారి అయిన బి శ్రీనివాసరెడ్డి పైన తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# సచివాలయ ఉద్యోగులు విధులకు డుమ్మా కొడితే సహించేది లేదు

## సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన మున్సిపల్ ఛైర్మన్ అబ్దుల్ గఫార



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 24)**

సచివాలయ ఉద్యోగులు విధులకు డుమ్మా కొడితే సహించేది లేదని కనిగిరి మున్సిపల్ ఛైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. సోమవారం కనిగిరి పట్టణంలోని ఆరవ సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి మూమెంట్ రిజిస్టరులను హాజరు పట్టికలను పరిశీలించి సచివాలయ సిబ్బంది సమయపాలన పాటిస్తున్నారా? లేదా? విధులు పట్ల అలసత్వం వహించిన వారు ఎక్కడకి వెళ్లారని విధుల్లో ఉన్న డిజిటల్ అసిస్టెంట్‌ను ప్రశ్నించారు. సచివాలయ నిర్వహణ తీరు సక్రమంగా లేకపోవడంపై ఆగ్రహ వ్యక్తం చేశారు. అనంతరం ప్రజల నుండి ఏఏ సమస్యలు ఎక్కువగా సచివాలయానికి వస్తున్నాయని క్షేత్రస్థాయిలో అడిగి తెలుసుకొని ప్రజల నుండి వచ్చిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా సచివాలయంలో అందాల్సిన సేవలు ప్రజలకు మరింత విస్తృతం చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. సచివాలయానికి వచ్చే ఫిర్యాదుదారులు పట్ల మర్యాద పూర్వకంగా నడుచుకో వాలన్నారు.ప్రభుత్వం నుండి వచ్చే పథకాలను ప్రజలకు అందుబాటులో ఉండి అందించ్చాలన్నారు. విధులకు నిర్లక్ష్యం వహిస్తే ప్రభుత్వ పరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# కనిగిరి మోడల్ స్కూల్‌కి మౌలిక వసతులు కల్పించాలి

## కలెక్టర్‌కు వినతి పత్రం అందజేత

**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఫిబ్రవరి 24)**



కనిగిరి మోడల్ స్కూల్ కి మౌలిక వసతులు కల్పించాలని ప్రకాశం జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియాకి కనిగిరి ఏపీ మోడల్ స్కూల్ చైర్మన్ పందిటి మోహన్ సోమవారం ఒంగోలులోని ప్రకాశం భవన్‌లోని గ్రీవెన్స్‌లో మోడల్ స్కూల్‌లో ఉన్న సమస్యల పై అర్జీ అందజేశారు. ఈ సందర్భంగా మోహన్ మాట్లాడుతూ స్కూల్ నందు ప్రహరీ నిర్మాణం, నీటి సమస్య, ఆరో తరగతి విద్యార్థులకు ఆరో తరగతి నుండి హాస్టల్ లో ప్రవేశం కల్పించాలని, అదేవిధంగా బాలురుకు ప్రత్యేక హాస్టల్ను నిర్మించేందుకు ఏర్పాటు చేయాలని, 10వ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రభుత్వం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నందున వారికి ప్రత్యేక బస్సు సౌకర్యం కల్పించాలని, ఉపాధ్యాయులు లాంగ్ లీవ్, మెటర్నరీ లెవ్, చిల్డ్రన్ లీవ్ వంటి వినియోగించుకుంటున్నందున విద్యార్థులు చదువులలో వెనకబడే అవకాశం ఉన్నందున వారికి వెంటనే మరొక ఉపాధ్యాయులను కేటాయించి తరగతులు వెనుక పడకుండా సిలబస్ పూర్తి అయ్యే విధంగా ఉపాధ్యాయులను కేటాయించాలని, మోడల్ స్కూల్ వెనుక ఉన్న తిప్పన తొలగించి విషపురుగుల నుండి జంతువుల నుండి కాపాడాలని, విన్నవించడం జరిగింది. ఈ క్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పుడు అర్జెంటుగా ఏమి కావాలని అడగగా బస్సు సౌకర్యం, ప్రహరీని, నీటి సమస్య ఉన్నందున గార్ల పేట రోడ్డు నుంచి మోడల్ స్కూల్ వరకు సాగర్ పైపులైను ఏర్పాటు చేయాలని చైర్మన్ అడిగారు. ఆ వసతులు కల్పిస్తామని డీఈవోని పిలిపించి వెంటనే ఈ సమస్యలపై దృష్టి సారించాలని కలెక్టర్ డీఈఓకి ఆదేశించారు.

# అమ్మనబోయిన సుబ్బారావు మరణానికి కారణం ఎవరు..?

## –ఉమ్మడి ప్రకాశం జిల్లా యాదవ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు మిరియం శ్రీనివాసులు

**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఫిబ్రవరి 24)**

అమ్మనబోయిన సుబ్బారావు మరణానికి కారణం ఎవరు అని ఉమ్మడి ప్రకాశం జిల్లా యాదవ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు మిరియం శ్రీనివాసులు ఈరోజు కందుకూరులోని పడమర యాదవపాలెం నందు సుబ్బారావు మృతదేహానికి నివాళులర్పించిన సందర్భంగా ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తపరిచారు. కందుకూరు పట్టణంలో జోరుగా పేకాట శిబిరాలు నిర్వహిస్తున్న వ్యక్తులపై పోలీస్ శాఖ వారు కఠినంగా వ్యవహరించాలని, అధిక వడ్డీలకు డబ్బులు ఇస్తూ వ్యసనాలకు బానిసలైన బలహీనులను పది రూపాయలు వడ్డీ పేరుతో మోసం చేస్తున్న వ్యక్తుల పైన కూడా కఠినంగా పోలీసు వారు వ్యవహరించాలని, అలాగే సుబ్బారావు మరణానికి కారకుడైన ఏకాంబరం మస్తాన్ పై వెంటనే చర్యలు తీసుకోవాలని శ్రీనివాసులు పోలీసు ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు. ముగ్గురు పిల్లలతో అనాధరాలైన సుబ్బారావు భార్యకు ప్రభుత్వం అన్ని విధాలుగా న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇకనైనా పోలీస్ శాఖ వారు సుబ్బారావు లాగా మరొక వ్యక్తి మరణానికి గురికాకుండా ఉండేవిధంగా పోలీస్ వారు కఠినంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులకు శ్రీనివాసులు పరామర్శించడం జరిగింది.

# కేరళలో ముగిసిన అంతరాష్ట్రీయ యువ సమ్మేళనం

## ఉత్సాహంతో పాల్గొన్న నెల్లూరు యువత

## నెల్లూరు యువతకు అవార్డుల ప్రధానం చేసిన కేరళ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషనర్, జిల్లా యువజన అధికారి వివేక్ శశిధర్

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఫిబ్రవరి 24)**




నెహ్రూ యువ కేంద్ర నెల్లూరు జాతీయ యువజన వాలంటీర్లు ఈ నెల 17 నుంచి 21 వరకు కేరళ రాష్ట్రంలో ఎర్నాకులం జిల్లాలో నిర్వహించిన అంతర రాష్ట్రీయ యువ సమ్మేళనంలో నెల్లూరుకి చెందిన బి.సతీష్ కుమార్, శరవణ , మురళీధర్, గోవింద, పెంచల సాయి అనే 5 మంది నేషనల్ యూత్ వాలంటీర్స్ పాల్గొన్నారు.. యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్ర, మై భారత్ ఆద్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేరళ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో యువత అందరూ కలిసి పర్యటించారు.. అక్కడ ఉన్న సంస్కృతి మరియు సంప్రదాయాలు గురించి ఎర్నాకులం జిల్లా యువజన అధికారి వివేక్ శశిధర్ అవగాహన కల్పించారు.. 6 రోజులు పాటు జరిగిన ఈ కార్యక్రమంలో యువతకు వివిధ పోటీలు నిర్వహించి గెలుపొందిన యువతకు అవార్డులు ప్రదానం చేశారు.. ముఖ్యంగా ఈ ఇంటర్ స్టేట్ యూత్ ఎక్స్చేంజ్ ప్రోగ్రామ్ ఆంధ్రప్రదేశ్ నుంచి 5 జిల్లా ల యువత 25 మంది పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని ముందుగా ఎర్నాకులం జిల్లా పంచాయతీ రాజ్ ప్రెసిడెంట్ మనోజ్ మూతేదన్, కేరళ రాష్ట్ర హై కోర్టు జస్టిస్ పి ఎస్ గోపీనాథ్ (రిటైర్డ్) ప్రారంభించారు...దీనిలో భాగంగా నెల్లూరు నుంచి 5 మంది యువత పాల్గొని ప్రతిభ కనబరిచారు.. క్విజ్ పోటీలో ప్రథమ స్థానంలో బి.సతీష్ కుమార్ , రెండోవ స్తానంలో మురళీధర్ గెలుపొందారు.. అలానే షార్ట్ ఫిల్మ్ లో నెల్లూరు జిల్లా కి మొదటి స్థానం కైవసం చేసుకున్నారు.. వంటల పోటీలలో రెండోవ స్థానం కైవసం చేసుకున్నారు.. అవార్డులను కేరళ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషనర్ డాక్టర్ కే ఎస్ రాధాకృష్ణన్, జిల్లా యువజన అధికారి వివేక్ శశిధర్ పాల్గొని ప్రదానం చేశారు... మొదటి రోజు వివిధ కార్యక్రమాలు నిర్వహించి, రెండోవ రోజు తొమ్మన్కోతు వాటర్ ఫాల్స్ ట్రెక్కింగ్ క్యాంప్ నిర్వహించారు..మూడోవ రోజుకు వివిధ పోటీలు నిర్వహించారు.. నాలుగోవ రోజు కోచి పోర్ట్, వాటర్ మెట్రో, హిల్ ప్యాలెస్ , లులు మాల్ వివిధ ప్రదేశాలు చూపించారు. ఎర్నాకులం, నెహ్రూ యువ కేంద్ర రాష్ట్ర డైరెక్టర్ అనిల్ కుమార్ , జిల్లా యువజన అధికారి వివేక్ శశిధర్, ఏం.టి.ఎస్ ఆనంద్ నారాయణన్ నెల్లూరు జిల్లా యువతను అన్ని విధాలుగా ప్రోత్సహించారు.. నెల్లూరుకు వచ్చిన యువతను జిల్లా యువజన అధికారి ఆకుల మహేంద్ర రెడ్డి నెల్లూరు జిల్లా కు మంచి గుర్తింపు తెచ్చినందుకు అభినందలు తెలిపారు.







# నూతన ఎంపీడీవోను మర్యాదపూర్వకంగా కలిసిన మండల పార్టీ అధ్యక్షుడు పువ్వాడి





**(షణ్ముఖ వెలుగు, పామూరు, ఫిబ్రవరి 24)**

బదిలీలో భాగంగా పామూరు మండల అభివృద్ధి అధికారి ఎల్ బ్రహ్మయ్య సోమవారం బాధ్యతలు చేపట్టిన సందర్భంగా పామూరు టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు ఘనంగా స సన్మానించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ నరసాపురం, ఎంపీటీసీ బొల్లా నరసింహరావు, పట్టణ అధ్యక్షులు ఖాజా రహమతుల్లా, వార్డ్ మెంబర్ పిడుగు శ్రీనివాసులు, జిల్లా రైతు అధ్యక్షులు మన్నం రమణయ్య, గుంటిపల్లి శ్రీనివాసులు, పాలపర్తి రమణయ్య, జనసేన నాయకులు సందాని, తెల్లగొర్ల రమేష్ , వాయినేని రాఘవ, మండ్ల రమణయ్య టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

# ఉలవపాడులో జ్ఞాన జ్యోతి శిక్షణను సందర్శించిన రాష్ట్ర పరిశీలకులు



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఫిబ్రవరి 24)**

మండల కేంద్రమైన ఉలవపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం జ్ఞానజ్యోతి అంగన్వాడీ టీచర్ల శిక్షణలో ప్రధానమైన పాఠశాల సంసిద్ధత, ఈసీసీఈ కొరకు సామాజిక కార్యక్రమాలు గురించి రిసోర్స్ పర్సన్లు రమేష్, అంజమ్మ, నాగలక్ష్మి, విజయలక్ష్మిలు తెలియజేశారు. రాష్ట్ర పరిశీలకులు నరసయ్య సందర్శించి శిక్షణ పట్ల జరుగుతున్న తీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ రమేష్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు అంజమ్మ, నాగలక్ష్మి, విజయలక్ష్మి, మండల పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు

**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఫిబ్రవరి 24)**

సంతనూతలపాడు మండలం మంగమూరు గ్రామానికి చెందిన ఎస్సీ కులస్తుడైన కంకణాల గోపి మూడు నెలల క్రితం పొన్నలూరు మండలం చౌటపాలెం గ్రామానికి చెందిన జాలాది మాలాద్రికు చెందిన పొగాకు బ్యారన్‌కు కాల్పుల నిమిత్తం వచ్చి పనిచేస్తున్నారు. ఈ క్రమంలో శనివారం రాత్రి సదరు బ్యార్నీకి కాల్చే కర్రల్లోడు లారీలో రాగా అవి దించే విషయంలో జాలాది మాలాద్రి, చావ హరిబాబు ఇద్దరు కంకణాల గోపిని కులం పేరుతో తిట్టి కర్రలతో కొట్టినట్లు అంతట కంకణాల గోపి ఫిర్యాది మేరకు పొన్నలూరు ఎస్ఐ కే అనుక్ ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేశారు.

# మహా భక్తి ఛానల్ ప్రారంభ పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇంటూరి



**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఫిబ్రవరి 24)**

గుంటూరులోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా మహా టీవీ వారు నూతనంగా ప్రారంభిస్తున్న మహా భక్తి ఛానల్ ప్రారంభోత్సవ ఏర్పాట్లు పరిశీలించి ప్రారంభ పూజా కార్యక్రమంలో




కందుకూరు, చీరాల ఎమ్మెల్యేలు ఇంటూరి నాగేశ్వరరావు, శాసనసభ్యులు ఎంఎం కొండయ్య, విజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు నిజాలను చూపిస్తూ, ప్రజల పక్షాన పోరాడే అనే కార్యక్రమాలను చేస్తూ నూతనంగా భక్తి ఛానల్ ప్రారంభించడం శుభ సంఘటనని తెలిపారు. మహా భక్తి ఛానల్ ప్రజలకు ఆధ్యాత్మిక ప్రశాంతతను, ధార్మిక మార్గదర్శకత్వాన్ని అందించడంలో కృషి చేస్తుందని తెలిపారు. నూతనంగా భక్తి ఛానల్ ప్రారంభిస్తున్న మహా టీవీ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# మహా పుణ్యక్షేత్రం సంగమేశ్వరస్వామి దేవస్థానం









(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఫిబ్రవరి 24)

ప్రకాశం జిల్లా పొన్నలూరు మండలం చెన్నిపాడు గ్రామ సమీపంలో స్వయంభుగా వెలిసిన సంగమేశ్వర స్వామి శ్రీ సంగమేశ్వర మహా పుణ్యక్షేత్రం కలదు. క్రీ.శ.14వ శతాబ్దంలో కాటమరాజు పరిపాలన జరుగుతున్నది కాటమరాజు గారి సేవకులు గోవుల మందలను మాకేరు, పాలేరు మధ్య ప్రాంతమున గోవులు మందల దొడ్లను ఏర్పాటు చేసుకొని గోవులను మేపుకొను చుండేవారు. ఈ మందల నుండి ఒక గోవు శ్రీ స్వామివారి పుట్ట వద్దకు వెళ్లి పాలు ఇస్తూ ఉన్నది. కొన్ని రోజులకు గమనించిన కాపరి రాజుకి విషయము తెలియపరిచారు. రాజుగారు ఎవరో తస్కరులై ఉంటారు వారిని బంధించండి అని చెప్పారు. పాలు ఇచ్చి సమయంలో రాజుగారు బటులు పుట్ట వద్దకు చేరుకున్నారు. ఆ సమయములో పుట్టులో ఉన్న స్వామి వారు సర్ప రూపమున క్షీరమును సేవించుచున్నారు. అది చూసిన బటులు సర్పము ,గోవును కాటు వేయుచున్నదని భ్రమించి గొడ్డలితో సర్పమును కొట్టినారు, అలా కొట్టిన బటులు అంధులైనారు, అది తెలుసుకున్న కాటమరాజు పరివారంతో పుట్ట వద్దకు చేరుకొని మన్నించు స్వామి వారిని వేడుకొని పుట్టకు నీటితో అభిషేకం చేశారు. పుట్ట కరిగిపోయి స్వామి వారు లింగరూపమున దర్శనమిచ్చారు. అనంతరం బటులకు కంటి చూపు వచ్చింది. అప్పుడు పుట్ట వద్ద గర్భాలయం నిర్మించి స్వామివారికి పూజలు చేయడం ప్రారంభించారు. మాకేరు, పాలేరు వాగుల సంగమ ప్రాంతమున స్వయంగా వెలిసినందున ఈ సంగమేశ్వర స్వామిగా నామకరణం జరిగింది .గొడ్డలి వేటుకు తెగిపోయిన తరుగు స్వామివారి ముఖం పైన ఇప్పటికీ చూడ వచ్చును. కాటమరాజు పరిపాలన తరువాత చుండి రాజుల పరిపాలనలో గర్భాలయం ముందు భాగమున విశ్రాంతి మండపమును రాతి స్తంభాలతో నిర్మించారు. ఆలయం వృద్ధి దూప, దీప నైవేద్యాలకు పనివారికి మాన్యాలు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం వచ్చకవులతో స్వామివారికి పూజా కైంకర్యాలు నిర్వహిస్తున్నారు.

**మహా శివరాత్రికి పూజా కార్యక్రమాలు :** మహా శివరాత్రి సందర్భంగా సంగమేశ్వర ఆలయంలో పూజా కార్యక్రమాలు 25వ తేదీ మంగళవారం ఉదయం 10 గంటలకు నందీశ్వరునికి అభిషేకం, సాయంత్రం మహాగణపతి పూజ, పుణ్యాహవాచనం, అఖండ దీపారాధన, రక్షాబంధన, దీక్ష స్వీకరణ, మృత్యం గ్రహణ, మహా మండపారాధన, ధ్వజరోహణ, వాస్తు హెూమం, అగ్ని ప్రజ్వలన, 26వ తేదీ బుధవారం ఉదయం : మహాగణపతి పూజ, పుణ్యాహవాచనం, రుద్ర హెూమం, బలిహరణ, ప్రత్యేక అభిషేకాలు. రాత్రి: 12 గంటలకు లంగోద్భవ కాలమందు శ్రీ స్వామివారి అభిషేకం మరియు శ్రీ స్వామి వారి కళ్యాణ మహెూత్సవం. 27వ తేదీ ఉదయం: మహాగణపతి పూజ, పుణ్యాహవాచనం, హెూమం, ఆలయ బలిహరణ, గ్రామ బలి మరియు గంగ సర్వమంగళ బసమేత శ్రీ సంగమేశ్వర స్వామి వారి గ్రామోత్సవం, సాయంత్రం: మహాగణపతి పూజ, పుణ్యాహవాచనం, హెూమం. 28వ తేదీ శుక్రవారం ఉదయం: శ్రీ మహాగణపతి పూజ, పుణ్యాహవాచనం, హెూమం, ఆర్యవైశ్య అన్నదాన సత్రం వారిచే స్వామివారికి అభిషేకం కుంకుమార్చన తీర్థ ప్రసాద వితరణ జరుగును. ఒకటవ తేదీ శనివారం ఉదయం మహాగణపతి పూజ, వసంతోత్సవం, హెూమం, ఆలయ బలిహరణ, గ్రామ బలి, గ్రామోత్సవం మరియు బ్రాహ్మణ అన్నదాన సత్రం వారిచే శ్రీ స్వామివారికి పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం మరియు అమ్మవారికి సహస్రనా అర్చన, చక్రస్థానం తీర్థప్రసాధారణ వితరణ. సాయంత్రం: మహాగణపతి పూజ, పున: పూజలు, హెూమం, ధ్వజ అవరోహణ, మూగబలిహరణ, తీర్థ ప్రసాద వితరణ జరుగును. అర్చకులు నాగరాజు మాట్లాడుతూ మహాశివరాత్రి రోజున, నిషిత కాలం శివ పూజ అనుసరించుటకు అనువైన సమయం. శివుడు లింగ రూపంలో భూమి మీద కనిపించింది, నిషిత కాలం జరుపుకుంటారు. ఈ రోజున, అన్ని శివాలయాలలో అత్యంత పవిత్రమైన లింగోద్భవ పూజ నిర్వహిస్తారు.

**బస్సు రూటు.. :** కందుకూరు నుండి సంగమేశ్వరం వైపు. కనిగిరి నుండి కందుకూరు వయా చెన్నుపాడు రోడ్డు, పొదిలి నుండి కందుకూరు వయా సంగమేశ్వరం. మహాశివరాత్రి సందర్భంగా సాంస్కృతి కార్యక్రమాలు 25వ తేదీ జరుగును. సంగమేశ్వరం దగ్గర అన్నదాన కార్యక్రమాలు ఉంటాయన్నారు.

## చెత్త వాహనంలో బ్యాటరీ మాయం

**నిలిచిన పనులు**

**ఇబ్బంది పడుతున్న సిబ్బంది**

**తరచూ దొంగతనాలతో తలపట్టుకుంటున్న మున్సిపల్ సిబ్బంది**




(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 24)

పొదిలి నగర పంచాయితీకి చెందిన చెత్తను తీసుకెళ్ళే ట్రాక్టర్ బ్యాటరీని సోమవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించారు. దీంతో పట్టణంలో చెత్తను తరలించడానికి సిబ్బంది తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. స్థానిక పాత పంచాయతీ ఆఫీస్ వద్ద పనులు ముగించి వాహనాలు అక్కడ పెట్టడంతో గుర్తుతెలియని దొంగలు విలువైన బ్యాటరీలు దొంగిలిస్తున్నారు.గత రెండు నెలక్రితం ఇదే సంఘటన చోటు చేసుకోగా ప్రత్యామ్నాయం ఏర్పాటు చేశారు. అయినప్పటికీ దొంగలు తెలివిగా వ్యవహరిస్తు బ్యాటరీలను దొంగలిస్తున్నారు. మరి ఇప్పటికైనా అధికారులు స్పందించి దొంగతనాలు జరగకుండా భద్రతా చర్యలు చేపట్టాలని, ప్రజలకు ఇబ్బంది కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కోరుతున్నారు.

## అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రధాని ఫోటో ఉంచాలి



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఫిబ్రవరి 24)

మార్కాపురం భారతీయ జనతా పార్టీ నాయకులు సబ్ కలెక్టర్‌ని కలిసి ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటాన్ని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై స్పందించిన కలెక్టర్ అందరికీ అధికారులకు సర్కులర్ రూపంలో తెలియపరుస్తారని తెలిపారు. అదేవిధంగా మార్కాపురం ఎమ్మార్వో చిరంజీవిని కూడా కలిసి చిత్రపటాన్ని తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేయుటకు బహూకరించడం జరిగింది. మార్కాపురం రైల్వే స్టేషన్ మాస్టర్ కూడా ప్రధాని చిత్రపటం ఇవ్వడం జరిగింది. ప్రభుత్వ కార్యాలయాలలో అందరూ అధికారులు ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ,చిత్రపటాలతో పాటు ప్రధాని నరేంద్ర మోడీ ఫోటో కూడా ఉంచాలని భారతీయ జనతా పార్టీ తరపున కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పాదర్తి ఆంజనేయులు, జి సతీష్, రామకృష్ణ, ఎస్ వెంకటేశ్వరరెడ్డి, శివప్రసాద్, డి ఖాశీం, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## భాదితులకు న్యాయం అందించడమే లక్ష్యం

ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమం

నిర్వహించిన ప్రకాశం జిల్లా పోలీసులు

పోలీస్ గ్రీవెన్స్‌కు 63 ఫిర్యాదులు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 24)

ప్రజా ఫిర్యాదులను పరిష్కరించడమే లక్ష్యంగా ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె నాగేశ్వరరావు, పోలీస్ అధికారులు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం" నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ఫిర్యాదుదారులతో అధికారులు ముఖాముఖీగా మాట్లాడి వారి ఫిర్యాదుల గురించి సవివరంగా అడిగి తెలుసుకుని ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, సత్వరం పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో అందిన ఆయా ఫిర్యాదుల గురించి ఉన్నతాధికారులు సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి వెంటనే చట్ట ప్రకారం విచారణ జరిపి బాధితులకు త్వరితగతిన న్యాయం అందించేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎక్కువగా భూ వివాదాలు, ఇతర సమస్యల గురించి ప్రజా ఫిర్యాదులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో ఒంగోలు తాలూకా సీఐ కె.అజయ్ కుమార్, సింగరాయకొండ సీఐ హాజరత్తయ్య, ఒంగోలు ట్రాఫిక్ సీఐ పాండు రంగారావు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్సైలు రజియా సుల్తాన్, ప్రభాకర్ రెడ్డి , సిబ్బంది పాల్గొన్నారు.

## అదానీ ఫౌండేషన్ మెగా ఆరోగ్య శిబిరానికి విశేష స్పందన

**కలెక్టరేట్‌లో ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఆనంద్**

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఫిబ్రవరి 24)

నెల్లూరు కలెక్టర్ కార్యాలయంలో అదానీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా ఆరోగ్య శిబిరానికి విశేష స్పందన లభించింది. సోమవారం ఉదయం కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్)లో భాగంగా అదానీ ఫౌండేషన్, అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ వారు ఏర్పాటుచేసిన వైద్యశిబిరాన్ని జిల్లా కలెక్టర్ ఆనంద్ ప్రారంభించారు. ప్రతి సోమవారం నెల్లూరు కలెక్టర్ కార్యాలయాన్ని సందర్శిస్తున్న వందలాదిమంది ప్రజలు ఈ వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు. మెగా ఆరోగ్య శిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకుని ఉచితంగా మందులు పొందారు. సోమవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు నిర్వహించిన వైద్యశిబిరంలో ప్రజలు, కలెక్టరేట్ కార్యాలయ ఉద్యోగులు, జర్నలిస్టులకు అపోలో ఆసుపత్రి వైద్యుల బృందం వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా మంచి ఉద్దేశ్యంతో ప్రజల కోసం ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించిన అదానీ ఫౌండేషన్‌ను జిల్లా కలెక్టర్ ఆనంద్ అభినందించారు. అదానీ కృష్ణపట్నం పోర్టు సీఈఓ జగదీష్ పటేల్ నాయకత్వంలో, నెల్లూరు జిల్లాలో ప్రజలకు ఆరోగ్య సంరక్షణను అందించేందుకు తీసుకున్న చర్యలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో విజయ్ కుమార్, కార్పొరేట్ వ్యవహారాల అధిపతి కె.ఎం. రామ్, హెచ్ ఆర్ అడ్మిన్ అధిపతి అనురాగ్ ద్వివేది, భద్రత పర్యావరణ విభాగ అధిపతి కౌశల్ సింగ్, డాక్టర్ సుహర్షన్ రెడ్డి, రవీంద్ర టి., అరుణ్ టి , షేక్ షాహుల్ హమీద్, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.







## మహాశివరాత్రి ఆహ్వాన పత్రికను తహసీల్దార్‌కు అందజేసిన కమిటీ చైర్మన్ కామిరెడ్డి వెంకురెడ్డి



(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట, ఫిబ్రవరి 24)

తిరుపతి జిల్లా తడ మండలం మాంబట్టు గ్రామంలో వెలసిన గంగా అన్నపూర్ణేశ్వరి దేవి సమేత శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి మహాశివరాత్రి ఆస్థాన బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రికను తడ మండల తహసీల్దార్ శరత్ బాబుకు ఉత్సవ కమిటీ చైర్మన్ కామిరెడ్డి వెంకు రెడ్డి , నీటి సంఘం అధ్యక్షులు చిల్లకూరు సురేష్ రెడ్డి అందజేశారు. మహాశివరాత్రి పర్వదినాన శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ని దర్శించుకుని స్వామి వారి కృప కటాక్షములు పొందాలని తెలిపారు.

## ప్రభుత్వ హాస్పిటల్‌కి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**డిపియమ్ఓ శ్రీనివాసులు**



(షణ్ముఖ వెలుగు, దొరవారి సత్రం, ఫిబ్రవరి 24)

తిరుపతి జిల్లా దొరవారి సత్రం మండలం తల్లంపాడు గ్రామ సచివాలయ పరిధిలో సోమవారం గవర్నమెంట్ హాస్పిటల్ కి వచ్చే రోగులకు మెరుగైన సేవలు అందచేయాలని డి పి యమ్ ఓ జిల్లా కార్యక్రమం అధికారి డాక్టర్ శ్రీనివాసలు తెలిపారు.

ఆరోగ్య ఉపకేంద్రాన్ని సందర్శించారు. గ్రామంలో గర్భవతులకు వైద్య పరీక్షలు చేయించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాల గురించి వివరించారు తీసుకోవాల్సిన జాగ్రత్తల పై అవగాహన కల్పించారు. అనంతరం పలు రికార్డులను తనిఖీ చేశారు. సచివాలయం వారిగా వైద్య సిబ్బందితో సమీక్షించారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవు అని చెప్పారు. ఈ కార్యక్రమం లో యస్ఓ నాగేంద్ర కుమార్, డీపీవో ప్రకాష్ తోగ రాముడి పీహెచ్ సి డాక్టర్ తరుణ్ సాయికుమార్, డాక్టర్ నవీన సూపర్వైజర్ నరేష్, జనార్ధనయ్య, విజయమ్మ, ఏయన్‌యమ్ రాజకుమారి, కామేశ్వరి, రమాదేవి, ఆశ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో మెరిసిన శ్రీ సరస్వతి విద్యార్థులు

**ఆల్ ఇండియా జేఈఈ మెయిన్స్ పేపర్ 2 పరీక్షల్లో**

**ఎస్సీ కేటగిరి విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచిన్ లోక్ క్రితీ**

**99.94 పర్సంటైల్‌తో జయకేతనం**

**ప్రత్యేకంగా అభినందించిన చైర్మన్ రమణరెడ్డి**

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 24)

2025 జేఈఈ మెయిన్స్ పేపర్ 2 పరీక్ష ఫలితాలలో ఒంగోలుకు చెందిన శ్రీ సరస్వతి విద్య సంస్థల విద్యార్థి కె.లోక్ క్రితి ఎస్సీ విభాగంలో జాతీయ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారు. 99.94 పర్సంటైల్ తో ఆల్ ఇండియా విభాగంలో తొలి స్థానం కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఒంగోలు మంగమూరు రోడ్డులోని సరస్వతి కళాశాల ఆవరణంలో జరిగిన మీడియా సమావేశంలో ఉత్తమ ఫలితాలు పొందిన విద్యార్థినీ విద్యార్థులు కళాశాల యాజమాన్యం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు పొందిన లోక్ క్రితీ 99.94, ఇంద్రిసేనారెడ్డి 99.62, శ్రీనివాసచారి 99.30, గుణశేఖర్‌రెడ్డి 99.22 పర్సంటైల్ పొందిన విద్యార్థులను విద్య సంస్థల చైర్మన్ రమణరెడ్డి పుష్ప గుచ్చాలతో ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో చైర్మన్ రమణారెడ్డి మాట్లాడుతూ నేడు వెలువడిన జేఈఈ మెయిన్ పేపర్ 2 ఫలితాల్లో సరస్వతి విద్యార్థులు దేశ స్థాయిలో చరిత్ర సృష్టించారు అని అన్నారు,గతంలో ఎన్నడూ లేని విధంగా సరస్వతి విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించి తెలుగు రాష్ట్రాలకు గర్వకారణంగా నిలిచారని ఆనంద వ్యక్తం చేశారు. సరస్వతి విద్య సంస్థల అకడమిక్ ప్రోగ్రాం పటిష్టత వలనే ఇంతటి విజయం సాధ్య పడిందని పేర్కొన్నారు. సాధారణ పాఠశాల,కళాశాలలో చదివిన ఈ విద్యార్థులే నేడు దేశం గర్వించే స్థాయికి ఎదిగారు అని కొనియాడారు, ఉత్తమ ఫలితాలు పొందిన విద్యార్థులు మాట్లాడుతూ క్రమశిక్షణ,అంకిత భావం కలిగిన విద్యను తమకి అందించడం వల్లనే తాము ఇంతటి ఉన్నత విజయం సాధ్యపడిందని తెలియజేశారు,తమకి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించిన కళాశాల యాజమాన్యం,అధ్యాపక అధ్యపకేతర బృందానికి విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సరస్వతి విద్య సంస్థల డైరెక్టర్లు గణేష్ రెడ్డి,శంకర్ రెడ్డి, సీఈవో సురేష్ తదితరులు పాల్గొన్నారు.



షణ్ముఖ వెలుగు
ePaper
www.shanmukhavelugu.com


# వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టేందుకే కొత్త మార్కెటింగ్ చట్టం

**బడ్జెట్లో కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి మూడు శాతం నిధులు కేటాయించడం దుర్మార్గం**
**మిర్చికి రూ.20 వేలు మద్దతు ధర ఇవ్వాలి**
**దేశమంతా కేరళ తరహా రుణ విమోచన చట్టాన్ని అమలు చేయాలి**
**ఏప్రిల్ 15,16,17 తేదీల్లో తమిళనాడులోని నాగపట్నంలో ఏఐకేఎస్ జాతీయ మహాసభలు**
**మీడియా సమావేశంలో ఏఐకేఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి రావుల వెంకయ్య**




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 24)**

దేశంలోని వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నూతన వ్యవసాయ మార్కెటింగ్ చట్టాన్ని తీసుకు వచ్చిందని అఖిల భారత కిసాన్ సభ జాతీయ ప్రధాన కార్యదర్శి రావుల వెంకయ్య ధ్వజమెత్తారు. ప్రకాశం జిల్లా ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో సోమవారం ఏపీ రైతు సంఘం ప్రకాశం జిల్లా సమితి ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న రావుల వెంకయ్య మాట్లాడుతూ ప్రధాని మోడీ దేశ ప్రజలకు క్షమాపణ చెబుతూ మూడు నల్ల వ్యవసాయ చట్టాలను వెనక్కి తీసుకుంటున్నట్లు రాతపూర్వకంగా ఇచ్చిన హామీని మరిచి, వ్యవసాయ రంగాన్ని, రైతన్నను కుదెలు చేసే కొత్త వ్యవసాయ మార్కెటింగ్ చట్టాలను తీసుకురావడం దుర్మార్గమన్నారు. ఎన్నికలకు ముందు తాము అధికారంలోకి వస్తే రైతాంగం డిమాండ్ చేస్తున్న డాక్టర్ స్వామినాథన్ సిఫార్సుల మేరకు సిటుం 50 ప్రకారం రైతులు పండించిన పంటలకు మద్దతు ధర ఇవ్వటంతో పాటుగా, చట్టబద్ధత చేస్తామన్న హామీని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందన్నారు. కొంతమేర రైతుల పండించిన పంటలకు మద్దతు ధర ఇవ్వటంలో కేరళ రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానంలో నిలిస్తే, ఆ తర్వాత స్థానంలో పంజాబ్ నిలిచిందన్నారు. ఏపీలోని ముఖ్యమంత్రి చంద్రబాబుకు రైతాంగ సమస్యల ఊసే పట్టలేదు అన్నారు. కేంద్రంలోని బిజెపి రైతాంగ వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశంలోని అన్ని రైతు సంఘాలతో కలిసి సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో జనవరి 26వ తేదీన దేశంలోని 500 జిల్లా కేంద్రాలలో ట్రాక్టర్ ర్యాలీలో నిర్వహించామన్నారు. అయినప్పటికీ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి కనీస స్పందన లేదన్నారు. అందుకే దేశంలోని అన్ని రాష్ట్రాలలో మార్చి 5వ తేదీ నుండి 10తేదీ వరకు నిరవధిక ధర్నాలు, నిరాహార దీక్షలు, నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. రాష్ట్రాలపై ఒత్తిడి తెచ్చి, ఆయా రాష్ట్రాల అసెంబ్లీలలో పంటల మద్దతు ధరపై తీర్మానాలు చేసేలా ఒత్తిడి పెంచుతున్నామన్నారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ లో దేశంలో 60 శాతం మంది ప్రజలు ఆధారపడి ఉన్న వ్యవసాయ రంగానికి కేవలం రూ. 171 వేల కోట్లు మాత్రమే కేటాయించారన్నారు. ఇది మొత్తం బడ్జెట్లో పోలిస్తే కేవలం మూడు శాతం నిధులు మాత్రమే వ్యవసాయ రంగాన్ని కేటాయించడం దుర్మార్గమన్నారు. బడ్జెట్లో డాక్టర్ స్వామినాథన్ సిఫార్సులు గాని, రుణ విమోచన గురించి కానీ, రుణమాఫీ గురించి గానీ, నూతన విద్యుత్ బిల్లు ఉపసంహరణ గురించి గానీ లేకపోవడం కేంద్ర ప్రభుత్వం రైతాంగం పట్ల ఉన్న ప్రేమను చూపిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతులకు అదనంగా కేరళ ప్రభుత్వం బోనస్ గా రూ. 740 ప్రభుత్వ ఖజానా నుండి ఇవ్వడం అభినందనీయమన్నారు. అదే దారిలో తమిళనాడు తో పాటుగా పక్కనే ఉన్న తెలంగాణ రాష్ట్రం కూడా రూ. 500 ఇవ్వడం గొప్ప విషయం అన్నారు. అయితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎందుకు బోనస్ ప్రకటించలేదని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం తో పోటీపడి ఆంధ్రప్రదేశ్లో కూడా బోనస్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. కొత్త వ్యవసాయ మార్కెటింగ్ చట్టాలు రాష్ట్రాల హక్కులు కేంద్రం హరించేలా ఉన్నాయన్నారు. కేరళలో ఉన్న రుణ విమోచన చట్టాన్ని దేశంలోని అన్ని రాష్ట్రాలలో అమలు జరిగాలా కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో చట్టం చేయాలని డిమాండ్ చేశారు. నూతన విద్యుత్ బిల్లును ఉపసంహరించుకోవాలన్నారు. మిర్చి పంట ఉత్పత్తి వ్యయాన్ని దృష్టిలో ఉంచుకొని క్వింటాకు మిర్చి మద్దతు ధర రూ. 20వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే ధరల స్థిరీకరణ నిధిని కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన తొలినాళ్లలో రూ. మూడు వేల కోట్లు కేటాయించారని, ఆ తర్వాత రెండు వేల కోట్లు, ఆ తర్వాత 1000 కోట్లు కేటాయించారని అన్నారు. అయితే ప్రస్తుతం బడ్జెట్లో ధరల స్థిరీకరణ నిధిని కేటాయించకపోవడం దుర్మార్గమన్నారు. ధరల స్థిరీకరణ నిధిని లక్ష కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఏప్రిల్ 15,16,17 తేదీలలో అఖిలభారతకిసాన్ సభ జాతీయ మహాసభలు తమిళనాడు రాష్ట్రంలోని నాగపట్నం లో నిర్వహిస్తున్నామన్నారు. ఈ మహాసభలను దేశంలో రైతాంగఓ కుంటున్న సమస్యల పై చర్చించి, కార్యాచరణ రూపొందించడం జరుగుతుందన్నారు. ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కే వీరారెడ్డి మాట్లాడుతూ రానున్న రాష్ట్ర బడ్జెట్లో రాష్ట్రంలోని వ్యవసాయ రంగానికి, నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులకు అధిక నిధులు కేటాయించి రైతాంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టుకు రెండువేల కోట్ల రూపాయల కేటాయించి నిర్వాసితుల సమస్యతో పాటుగా ప్రాజెక్టు పురోగతికి తోడ్పడాలని అన్నారు. రాయలసీమ ప్రాజెక్టులకు 1000 కోట్లు కేటాయించాలని అన్నారు. మిర్చి రైతులను ఆదుకునేందుకు గిట్టుబాటు ధరలు ప్రకటించకపోతే మార్చి మూడవ తేదీన గుంటూరులోని మిర్చి యార్డు దగ్గర రాష్ట్రంలోని మిర్చి రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని చెప్పి వీరారెడ్డి తెలిపారు.ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వడ్డే హనుమారెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు రైతాంగ ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని హామీ ఇచ్చి ఎన్నికలలో గెలిచారు అన్నారు. అయితే బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఎరువులు పురుగు మందులు, విత్తనాలు, డీజిల్, పెట్రోల్ ధరలు గణనీయంగా పెరిగి పంట ఉత్పత్తి పెట్టుబడి రెట్టింపు అయ్యిందే తప్ప, రైతాంగానికి ఎక్కడ ఆదాయం రెట్టింపైన దాఖలాలు లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో రైతు సంఘం నాయకులు ఉప్పుటూరు ప్రకాశరావు, డిహెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు, రైతు సంఘం నాయకులు శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణ విద్యార్థికి అలంకారం ఎంఈవో మాల్యాద్రి

**ఘనంగా కంభం ప్రభుత్వ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం**








**(షణ్ముఖ వెలుగు, కంభం, ఫిబ్రవరి 24)**

స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం, 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సభను ప్రధానోపధ్యాయుడు మాల్యాద్రి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణ విద్యార్థికి అలంకారమని, విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ అలవర్చుకుంటూ,ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలన్నారు. ఎంఈవో-2శ్రీనివాసులు, డిగ్రీ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ రంజిత్ కుమార్, ఉర్దూ డిఐ మొయినుద్దీన్ తదితర వక్తలు మాట్లాడుతూ విద్యార్థి జీవితం పాఠశాల విద్యలో 10వ తరగతి అత్యంత కీలకమైనదని, పరీక్షలను ఎదుర్కొనే మెళుకువలు,నైపుణ్యాలను, ఆరోగ్య సూత్రాలను వివరించారు. క్రీడా అంశాలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులను అందించారు. అనంతరం విద్యార్థుల నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ రామారావు, వైస్ చైర్మన్, సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ హైస్కూల్లో ఘనంగా ఫేర్‌వెల్ వేడుకలు








**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఫిబ్రవరి 24)**

మండల కేంద్రమైన ఉలవపాడు జివిఎస్ఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాల యందు సోమవారం ప్రధానోపాధ్యాయుడు కే శివనాగేశ్వరరావు ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు ఫేర్వెల్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ-2 రమణయ్య , జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా విచ్చేయడం



జరిగింది. ఎంఈఓ రమణయ్య విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులు బాగా శ్రద్ధగా చదివి పబ్లిక్ పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని ఉన్నత శిఖరాలను అవరోధించాలని క్రమశిక్షణ, ఆదర్శవంతమైన జీవిత అలవాట్లు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలతో అద్భుతంగా అలరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## బీవీ నగర్ మండల బీజేపీ నూతన కమిటీ ప్రకటన





**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఫిబ్రవరి 24)**

నెల్లూరు రూరల్ ,బీవినగర్ మండల బిజెపి పార్టీ ఆఫీస్ లోభారతీయ జనతా పార్టీ బీవినగర్ మండల పదాధికారుల కమిటీని (20,21,22,23,24 డివిజన్లు) మండలాధ్యక్షుడు గుంజి శ్రీనివాసులు, జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి యరబోలు రాజేష్ ప్రకటించడం జరిగింది. ప్రధాన కార్యదర్శులు 2, ఉపాధ్యక్షులు 6 ,కార్యదర్శిలు 6 ,ట్రెజరర్ 1మండలంలో బాధ్యతలు తీసుకున్న ప్రతి ఒక్కరు కూడా డివిజన్ లలో ప్రజలకు అందుబాటులో ఉంటూ కేంద్ర పథకాలను రాష్ట్ర పథకాలను ప్రజలకి వివరించి ఆ పథకాలు ప్రజలకి చేరే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. తద్వారా పార్టీ బలపడేందుకు అవకాశం ఉంటుందని అలాగే మండలంలో అన్ని మోర్చా కమిటీలు అన్ని వర్గాల ప్రజలతో యువతతో మహిళలతో కమిటీలు వేయాలని తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో సీనియర్ బిజెపి నాయకులు బసిరెడ్డి విజయకుమార్ రెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోసూరు బాలయ్య గౌడ్, సీనియర్ బిజెపి నాయకులు గెట్టిబోయిన పెద్ద రోశయ్య, దేవి రెడ్డి హరిచంద్ర రెడ్డి, సర్వేపల్లి రఘురాం బాబు, ఓబిసి మోర్చా జిల్లా కార్యదర్శి నక్కా సత్యనారాయణ, మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులు శానంపూడి సుధాకర్, ఇగుటూరి ఆదిశేషయ్య, కంటే శ్రీకాంత్ బాబు, కట్టా సాయి, సాయి సిద్దేశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

## 9వ డివిజన్‌లో అక్రమ కట్టడాల తొలగింపు

## రోడ్డుపై భైఠాయించి నిరసన తెలిపిన కాలనీవాసులు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరిన 24)**

ఒంగోలు నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా ఒంగోలు పట్టణం 9వ డివిజన్ పరిధిలో ఆర్అండ్‌బీ రోడ్డు ఆక్రమ కట్టడాలను మున్సిపల్ అధికారులు తొలగించడంపై ఎఫ్‌సి గోడౌన్ ఎదురుగా తమ నివాస స్థలాలను పడగొట్టొద్దంటూ, ఎన్నో సంవత్సరాల నుండి ఇక్కడ ఇల్లు కట్టుకొని ఉన్నావని అవి పడేస్తే ఎక్కడ ఉండాలని స్థానికులు రోడ్డుమీద భైఠాయించి నిరసన తెలిపారు కాలనీవాసులు. రోడ్డుపై వాహనాలు వెళ్లకుండా రేకులు, రాళ్లు అడ్డం పెట్టారు. విషయం తెలుసుకున్న తాలూకా పోలీస్ సిబ్బంది అక్కడకి చేరుకొని కాలనీవాసుల్ని పక్కకు పంపించి, అడ్డుగా ఉన్న రాళ్లను పోలీసులే పక్కకు లాగేశారు. వాహనాలు పంపించారు. అధికారులు వచ్చి మా సమస్యను పరిష్కరించాలని స్థానికులు తెలిపారు.









## బెల్ట్ షాపు పై దాడులు నిర్వహించిన కంభం ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్

**- 10 క్వార్టర్ బాటిళ్లు సీజ్ -ఒకరు అరెస్టు**



**(షణ్ముఖ వెలుగు, కంభం, ఫిబ్రవరి 24)**

కంభం బస్టాండ్ సెంటర్‌లో అక్రమంగా మద్యం కలిగి వున్న బెల్ట్ షాపు నిర్వాహకుడుని ప్రొహిబిషన్ , ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కొండారెడ్డి అదుపులోకి తీసుకున్నారు. ఈ దాడుల్లో బేస్తవారిపేట మండలం సలకలవీడు గ్రామానికి చెందిన ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకుని అతని వద్ద నుండి 10 క్వార్టర్ (180 ఎంఎల్) బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ కొండారెడ్డి మాట్లాడుతూ ఎవరైనా బెల్ట్ షాపులు నిర్వహించినా, అక్రమంగా మద్యం తరలించినా, అక్రమంగా మద్యం కలిగి ఉన్నా, అమ్మినా ప్రొహిబిషన్, ఎక్సైజ్ వారికి వెంటనే సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు.

## శివరాత్రి పర్వదినానికి ముస్తాబు కానున్న సోమేశ్వర స్వామి ఆలయం



**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, ఫిబ్రవరి 24)**

ఈ నెల 26వ తేదీ మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా బాపట్ల పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీ సోమేశ్వర స్వామి దేవస్థానంలో (పెద్ద శివాలయంలో) సోమేశ్వర స్వామికి వారికి విశేష పూజలు,అభిషేకాలు జరుగుచున్నాయి. కావున భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శనం చేసుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపాకటాక్షాలు పొందాలని కోరారు. శివరాత్రి పర్వదినం నాడు పెద్ద సంఖ్యలో వచ్చే భక్తుల సౌకర్యార్థం ఎక్కడ భక్తులు ఇబ్బందులకు తావులేకుండా స్వామివారి దర్శనం కోసం క్యూ లైన్లు ఏర్పాట్లు చేయడం జరుగుతుంది. శివరాత్రి పర్వదినం నాడు జాగరణ చేసే భక్తులకు కూడా సౌకర్యాలు ఈఓ డి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమంలో కె సుబ్బారావు, గురుస్వామి, కె శ్రీనివాసరెడ్డి, కె పరమేశ్వరవు, బి రజని, తదితరులు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com